# మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే



8లో...


నల్లగొండ వార్త





నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 18, మే 2024 | 16 పేజీలు




- రుణమాఫీ అమలుకు చర్యలు
- పకడ్బందీగా పంటల బీమా పథకం
- సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు
- మట్టి నమూనాల సేకరణకు నిర్ణయం



# ఖరీఫ్ కార్యాచరణకు కసరత్తు

ప్రభాతవార్త, సూర్యాపేట: వానాకాలం పటల సాగులో భాగంగా ప్రభుత్వము కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే పలు జిల్లాల్లో ఏఏ పంటలు సాగు చేయాలి, ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో పంటల సాగుకు శ్రీకారం చుట్టాలి తదితర అంశాలు వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణను సిద్ధం చేశారు. ప్రభుత్వం కూడా రూపొందించిన కార్యాచరణను పకడ్బందీగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో నిర్వహించిన కీలక నిర్ణయాలను తీసుకున్నారు. వెంటనే అమలు చేసేలా కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు కసరత్తు ప్రారంభించారు. గత సంవత్సరము తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటలు సక్రమంగా పండక ఎంతో మంది రైతులు భూములను సాగు చేయలేదు. నిరుపయోగంగా ఉండిపోయాయి. కొందరు రైతులు వ్యవసాయ బావులు, బోర్లు నిర్మాణం చేపట్టినప్పటికి భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో ఆశించిన పంట దిగుబడి రాక నష్టపోయారు. కరువు సమస్య రైతులను వెంటాడింది. 2వ పేజీలో...



# అమ్మ చావులో.. ఆస్తి పంచాయితీ

- కన్నతల్లి చావులో తప్పని ఆస్తి తగాదా
- రెండు రోజులు ఫ్రీజర్ బాక్స్‌లో తల్లి మృతదేహం
- తల్లి మృతదేహం ఎదుటే కుటుంబ సభ్యుల ఆస్తి తగాదా
- ఆస్తి పంపకాలు తర్వాతనే తల్లికి దహన సంస్కారాలు
- దిగజారుతున్న మానవ విలువలు

నేరేడుచర్లటౌన్ మే 17 ప్రభాతవార్త : తల్లి తండ్రి కుటుంబ సభ్యుల బంధాలకంటే తమకు ఆస్తే ముఖ్యమని తల్లి మృతదేహాన్ని రెండు రోజులపాటు ఫ్రీజర్ బాక్స్‌లో ఇంటి వద్ద ఉంచి ఆస్తి తగాదా పరిష్కారమైన తర్వాతనే దహన సంస్కారాలు చేసిన సంఘటన నేరేడుచర్ల మండలం కందులవారిగూడెంలో జరిగింది. నవ మోసాలు మోసి కని పెంచి పెద్ద చేసిన తల్లికి కనుమూసిన తర్వాత కుటుంబసభ్యులు నిర్వహించే దహన సంస్కారాలను నిర్వహించకుండా తన ఆస్తి కోసం తగాదాలు పెట్టుకున్న కుటుంబ సభ్యుల తీరు దిగజారుతున్న మానవ విలువల పరిస్థితిని తెలియజేస్తున్నాయి. 2వ పేజీలో...

# బంగారు గనిగా మారిన పాలేరు వాగు..



- వాగులో జోరుగా ఇసుక దందా
- రాత్రి సమయంలో జాతరను తలపిస్తున్న పాలేరు వాగు
- మంగలి తండ గ్రామ సరిహద్దుల్లో ఇసుక అక్రమణ రవాణా

కోదాడ రూరల్,ప్రభాతవార్త: ప్రభుత్వం ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయలేకపోతుంది... కోదాడ మండల పరిధిలోని మంగలి తండా గ్రామంలో నిత్యం అక్రమంగా ఇసుక రవాణా నడుస్తునే ఉంది. ఈ క్రమంలో అనుమతులు లేకుండా నిత్యం అక్రమ రవాణా జరుగుతున్న నేపథ్యంలో అధికారులు అడపాదడపా దాడులు చేస్తున్నా, పూర్తిస్థాయిలో అరికట్ట లేకపోతున్నారు. మండల పరిధిలోని మంగలి తండా గ్రామ సరిహద్దులోని పాలేరు వాగులో ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా సాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. 16వ పేజీలో...

# పోలింగ్ ముగిసినా అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్

ఓట్ల చీలిక ఎవరికి లాభిస్తుందో అంటూ విశ్లేషణలు

- అంతుచిక్కని ఓటర్ల నాడి
- అయోమయంలో అభ్యర్థులు
- గెలుపు ధీమాలో ప్రధాన పార్టీల అభ్యర్థులు



భువనగిరి, ప్రభాతవార్త : పోలింగ్ ముగిసినా పోటీలో ఉన్న అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్ సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. ప్రధానంగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీల అభ్యర్థులు నువ్వా ... నేనా అన్న తరహాలో ఎన్నికల ప్రచార శైలిని నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ఫలితామే తిరిగి పునరావృతం అవుతాయన్న ధీమాలో ఉన్నప్పటికి లోలోపల మాత్రం క్రాస్ ఓటింగ్ మనకేమైనా నష్టం కలిగిస్తుందేమోనని రాజకీయ సన్నిధితుల వద్ద నుంచి ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా .. సంస్థాగతంలో బీజేపీ అంత బలంగా లేకపోయినప్పటికి మోడీ చరిష్మా, నియోజకవర్గంలో పర్యటించిన అగ్రనేతల ప్రసంగాలతో పాటు తాను గతంలో పనిచేసిన ఎంపీ పరిచయాలు, సామాజిక పరిస్థితులు తనను గట్టెక్కిస్తాయన్న ధీమాలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ధీమాలో ఉన్నారు. 2వ పేజీలో...

# రోడ్డు ప్రమాదంలో ఇరువురు యువకులు మృతి

మరొక యువకుడికి తీవ్రగాయాలు




చిట్యాల రూరల్,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులో జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ కె. లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సురేంద్రకుమార్, పంకజ్, ప్రమోద్ అనే యువకులు గత కొన్ని రోజులుగా చౌటుప్పల్‌కు చెందిన ఓ కాంట్రాక్టర్ వద్ద కూలీగా పనిచేస్తున్నారు. 2వ పేజీలో...

# ఖరీఫ్ కార్యాచరణకు కసరత్తు

మొదటి పేజీ తరువాయి

దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు కురువనున్నాయి. ఋతుపవనాలు కఊడా ఈ నెలాఖరులో ప్రవేశించే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఇప్పటికే పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణం చల్లబడుతుంది. వ్యవసాయ భూములు కూడా తడుస్తుండడంతో తేమ పెరుగుతుంది. సకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురిస్తే ఈ వానాకాలము రైతులు అదునులో పంటలు సాగు చేసి ఆశించిన పంట దిగుబడి పొందవచ్చు. ఈ నేపథనయంలోనే ప్రభుత్వం కూడా రైతాంగం సంక్షేమం దృష్ట్యా వానాకాలం కార్యాచరణ ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమైంది. రెండు వర్షాలు గట్టిగా పడితే దుక్కులు దున్నటము రైతులు ప్రారంభిస్తారు. ఆ తర్వాత జీలుగు విత్తనాలను భూముల్లో చల్లుతారు. అనంతరము వరి నాట్లు వేసేందుకు సిద్ధమవుతారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వము పచ్చి రొట్టె ఎరువులను సబ్సిడీపై రైతులకు అందించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. వెంటనే పచ్చి రొట్టె ఎరువులను సబ్సిడీపై అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆయా జిల్లాల్లో రైతులకు అందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. పచ్చిరొట్ట ఎరువులు భూముల్లో వేస్తే ఎంతో బలాన్ని ఇస్తుంది. పలు ప్రయోజనాలు చోటు చేసుకోవడంతో ప్రభుత్వం కూడా రైతుల అవసరాన్ని గుర్తించి పచ్చి రొట్టె ఎరువులు సరఫరాకు ముందస్తుగా చర్యలు చేపట్టింది. గత రెండు మూడు సంవత్సరాలుగా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. తప్పనిసరిగా ప్రతి ఏటా భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను రైతులకు తెలియజేయాల్సి ఉంటుంది. భూముల్లో మట్టి నమూనాలను సేకరించడం ద్వారా లోపాలను సరిదిద్దుకునేందుకు అవకాశం ఉంటుంది. వచ్చిన ఫలితాలను బట్టి రైతులు వ్యవసాయ భూముల్లో ఎరువులను ఏ మోతాదుల్లో వాడాలో తెలుస్తుంది. అందుకే ప్రభుత్వము మట్టి నమూనాలను సేకరించి ఫలితాలను జూన్ నెలాఖరులోగా అందజేయాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ఇక మట్టి నమూనాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సమాయత్తమవుతున్నారు. అంతేకాకుండా పంటల బీమా పథకాన్ని పకడ్బంధీగా అమలు చేసేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. గడిచిన యాసంగి సీజన్లో తీవ్ర వర్షా బావ పరిస్థితుల కారణంగా రైతులు నష్టపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకుగాను పంటల బీమా పథకము ఉపయోగపడుతుంది. యాసంగి సీజన్లో పంటలు ఎండిపోయి రైతులు నష్టపోగా పరిహారం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అకాల వర్షాల కారణంగా పలు జిల్లాల్లో వరి పంట నష్టం జరగగా వనయవసాయ శాఖ అధికారులతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వము అంచనా వేయించింది. పరిహారం చెల్లించేందుకుగాను మొదటి విడతగా రాష్ట్రంలో 15 కోట్ల రూపాయలు రైతులకు పంపిణీ చేశారు. మిగిలిన రైతులకు కూడా పరిహారం అందించేందుకు అధికారులు జాబితాలను సిద్ధం చేసి కార్యాచరణ ప్రణాళికను అమలు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. రైతులకు ఇచ్చిన మాట నిలుపుకునేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఆదర్శ రైతులు, రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పంటల భీమా పథకం అమలుపై అభిప్రాయాలను సేకరించి పకడ్బందీగా అమలు చేసే లక్ష్యంగా ప్రభుత్వము చర్యలు చేపట్టింది. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు బహిరంగ సభల్లో రెండు లక్షల రూపాయల రుణమాఫి చేస్తానని హామి ఇచ్చిన సంగతి తెలిసిందే. తప్పనిసరిగా ఆగస్టు 15 నాటికి రుణమాఫీ అమలు చేసి తీరేందుకు అధికారులు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో అధికారులు ఆయా జిల్లాల్లో ఎందమంది రైతులు రుణాలు తీసుకున్నారో లెకనకలు తీస్తున్నారు. విధి విధానాలను రూపొందించి అందుకు అనుగుణంగా రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన హామీని నిలుపుకునే దిశగా ప్రభుత్వము చరనయలు చేపట్టింది. ప్రతి సంవత్సరం వేసవిలో రైతులు వరి కోయ్యలకు నిప్పంటిస్తున్నారు. ఫలితంగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వ్యవసాయ భూములకు కూడా నష్టము వాటిల్లుతుంది. రైతులకు ఎన్నిసార్లు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో వివరించినప్పటికీ వరి కొయ్యలకు నిప్పంటించటం పరిపాటిగా మారింది. ఈ వేసవిలో చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, వరి కొయ్యలకు నిప్పంటిస్తే జరిగే నష్టాలను తెలియజేయాలని ప్రభుత్వము ఆదేశించింది. రైతులు వినకపోతే అందుకు బాధునయలైన వారికి జరిమానాలను విధించాలని ఆదేశించింది. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. క్లస్టర్ల వారీగా నిర్మించిన రైతు వేదికల్లో సమావేశాలను నిర్వహించి అవగాహన కల్పిస్తూ రైతులను చైతన్య పరుస్తున్నారు. పలుచోట్ల వరి కొయ్యలకు నిప్పంటించి అగ్ని ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు కూడా నమోదు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వము ముందస్తుగా చర్యలు తీసుకుంటుంది. ఈ వానాకాలంలో వరి, పత్తి, జొన్న, కంది, పెసర, వేరుశనగ, చెరుకు, మిరప, ఆయిల్ ఫామ్, కూరగాయలు, పండ్ల తోటలు, ఇతర పంటలు సాగు చేసేందుకు పంటల సాగు ప్రణాళికను తయారు చేస్తున్నారు. ఈ ఏడాది సాగు విస్తీర్ణాన్ని పెంచనున్నారు. విత్తనాల కొరత లేకుండా కూడా రైతులకు అందుబాటులో ఉంచేలా అధికారులు కృషి చేస్తున్నారు. ఎరువుల ఇబ్బంది లేకుండా కూడా చర్యలు తీసుకుంటున్నారు. మరో నెల రోజుల్లో వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో పంటల సాగు సంబంధించి నివేదికలను తయారుచేసి అధికారులు ప్రభుత్వానికి నివేదికను పంపుతున్నారు. ప్రతి సంవత్సరము నకిలీ విత్తనాలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తుంది. వీటిని అరికట్టేందుకు ప్రభుత్వము ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిఘా పెట్టింది. అయినప్పటికీ నకిలీ విత్తనాల అమ్మకాలు జరుగుతుండడంతో ప్రభుత్వము సీరియస్‌గా తీసుకుంది. ఎక్కడ కూడా నకిలీ విత్తనాల జాడ కనపడకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సంబంధిత శాఖ అధికారులు గట్టి నిఘా ఉంచి నకిలీ విత్తనాలు అరికట్టేందేకు చర్యలు తీసుకుంటున్నారు. వానాకాలం సాగుపై రైతులు కొండంత ఆశలు పెట్టుకున్నారు. గత సంవత్సరము రెండు సీజన్లు రైతులకు వలిసి రాక పంట దిగుబడి తగ్గి పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలయ్యారు. ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు కురుస్తాయని రైతులు రెట్టింపు సంతోషంతో ఉన్నారు. వరుణ దేవుడు కరుణిస్తే రైతుల ఆశలు నెరవేరనున్నాయి. దేశానికి వెన్నుముకైనా రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వము అన్ని రకాల చర్యలు తీసుకుంటుది. రైతుబంధు పథకం కింద పైకాన్ని కూడా అందజేసి పంటలు పెట్టబడికి సహకరిస్తుంది. వానా కాలానికి సంబంధించి రైతుబంధు పెట్టబడి సాయం ప్రభుత్వము అందజేస్తుందని రైతులు ఎదురుచూస్తున్నారు. నూనె గింజలకు సంబంధించి రైతులకు విత్తనాలను ఉచితంగా అందజేయాలని ప్రభుత్వము నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వంపై ఎంత భారం పడుతుందో లెక్కలేసి నిర్ణయం తీసుకోనుంది. సాయా, వేరుశనగ, నువ్వులు, ఆముదం పటల సాగుకు విత్తనాలను ఉచితంగా అందించేందుకు ప్రభుత్వము యోచిస్తుంది. రైతులందరికీ విత్తనాలు ఉచితంగా ఇవ్వాలా, లేదా కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టి అందుకు లోబడి ఇవ్వాలి అనే అంశంపై వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు చర్చిస్తున్నారు. అందుబాటులో లేని విత్తనాలను ఇతర ప్రాంతాల నుంచి తెప్పించి అయినా ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తుంది.

# అమ్మ చావులో .... ఆస్తి పంచాయితీ

మొదటి పేజీ తరువాయి

వివరాలలోకి వెళితే గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కందులవారిగూడెంకు చెందిన వేము వెంకటరెడ్డి లక్ష్మమ్మ (80) దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గతంలోనే లక్ష్మమ్మ భర్త వెంకటరెడ్డి, చిన్న కుమారుడు చనిపోయారు. దీంతో ఆమె నేరేడుచర్లలో ఉంటున్న చిన ్న కుమార్తె వద్ద 5 సంవత్సరాలుగా ఉంటుంది. కాగా లక్ష్మమ్మ ఇటీవల కాలుజారి కింద పడింది. దాంతో ఆమెను మిర్యా లగూడలోని ఒక ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఈ సందర్భంలో ఆమె పరిస్థితి విషమంగా మారడంతో ఇంటికి తీసుకెళ్లండి, ఆక్సిజన్‌తోనే ఆమె బతుకుతుందని, ఆక్సిజన్ పైపు తీసివేస్తే చనిపోతుందని వైద్యులు బుధవారం తేల్చి చెప్పారు. దీంతో లక్ష్మమ్మను ఆక్సిజన్‌తోనే చిన్న కుమార్తె తమ ఇంటి వద్దకు తీసు కు వెళ్లింది. ఈనెల 15న రాత్రి 9 గంటలకు ఇంటి ముందు ఉన ్న వెంచర్ వద్ద అంబులెన్ ్స పార్క్ చేయించగా లక్ష్మమ్మ ఆక్సిజన్‌తో అందులోనే ఉండిపోయారు. ఈలోగా లక్ష్మమ్మ కుమారుడు





అక్కడకు చేరుకొని పెద్ద మనుషులతో పంచాయితీ పెట్టించారు. లక్ష్మమ్మను కందులవారిగూడెంకు తీసుకువెళతానని చెప ్పడంతో మిగతా కూతుళ్ల ఆస్తి పంపకాల లెక్కలు తేలే వరకు అంబులెన్ ్స కదిలేది లేదని భీష్మించుకొని కూర్చున్నారు. ఇదే సందర్భంలో చివరకు రాత్రి 11గం.ల సమయంలో లక్ష్మమ్మ కన్నుమూశారు. ఈ ఘర్షణలో ఎట్టకేలకు పెద్ద మనుషులు కుటుంబసభ్యుల మధ్య ఒక ఒప్పందాన్ని కుదిరించి రాజీ చేశారు. దీంతో కుమారుడు మృత దేహం కందులవారిగూడెంకు తరలించినా అక్కడ కూడా కొడుకు, కూతుళ్ల పంచాయితీ మాత్రం ఆగలేదు. లక్ష్మమ్మ గతంలో రూ.21 లక్షలు వరకు పలువురికి అప్పులిచా ్చరు. ఆమె ఒంటిపై 20 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయి. అయితే లక్ష్మమ్మ వైద్య ఖర్చులు భరించిన చిన్న కూతురికి రూ.6 లక్షలు ఇవ్వాలని ఒప్ప ందం చేసుకున్నారు. మిగిలిన రూ.15 లక్షలకు సంబంధించిన పేపర్లను కొడుకు అప్పజెప్పారు. 20 తులాల బంగారు ఆభరణాలను ముగ్గురు కూతుళ్ల పంచుకున్నారు. అంతా అయిపోయిందిలే అనుకున ్న సమయంలోనే కుమారుడు కొత్త పేచీ పెట్టాడు. తాను అంత్యక్రియల ఖర్చు భరించలేనని, తనకు డబ్బులిస్తేనే తల కొ రివి పెడతానని మొండికేయడంతో తిరిగి వారి పంచాయితీ మళ్లీ మొదటకొచ్చింది. ఎట్టకేలకు శుక్రవారం పెద్ద మనుషులు నగదు, బంగారం పంపకాన్ని యధావిధి గా కొనసాగించాలని, కుమారుడు అంత్యక్రియలు చేపట్టాలని పంచాయితీ పరిష్కరించి చెప్పడంతో చివరకు అంత్యక్రియలు జరిపారు. ఈ విషయం తెలిసిన ప్రజలు కుటుంబ సభ్యులు ప్రవరి ్తంచిన తీరు పట్ల బాధను వ్యక్తం చేసి ఆస్తి కోసం తల్లి మృతదేహం వద్ద పంచాయితీ చేయడాన్ని తప్పు పడుతూ సమాజంలో కుటుంబ విలువలకు చోటు లేకుండా పోతుందని డబ్బు కోసం దిగజారుడుతనం చేస్తున్న తీరును నిరసిస్తూ ముక్కున వేలు వేసుకొని విస్మయం వ్యక ్తం చేస్తున్నారు.

# పోలింగ్ ముగిసినా అభ్యర్థుల్లో టెన్షన్ .. టెన్షన్

మొదటి పేజీ తరువాయి

కాగా బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన క్యామ మల్లేశం సైతం ప్రభుత్వం అవలంభించే వ్యతిరేక విధానాలతో పాటు ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను బీజేపీ అభ్యర్థి వైపు ఓటు బ్యాంకు మల్లుతే త్రిముఖ పోటీలో నేను గెలుస్తానంటూ ధీమాలో ఉన్నారు. ఇదిలా ఉండగా ... పోలింగ్‌కు ముందు రోజు రాత్రి ఓటర్లు క్రాస్ ఓటింగ్‌కు పావులు కదిపినట్లు ప్రచారం జరుగుతుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎక్కడ నష్టం వాటిల్లుతుందోనని లోలోపల తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. క్రాస్ ఓటింగ్ భారీ సంఖ్యలో జరిగినట్లు జరుగుతున్న ప్రచారంలో పోల్ మైలేజీలో ఓటు బ్యాంకు మల్లుతే ప్రధాన పార్టీలను తీవ్రంగా నష్టం చేకూరే అవకాశాలు లేకపోలేదు. బీజేపీ అభ్యర్థికి సామాజిక సమీకరణలు తోడయ్యాయని నియోజకవర్గంలో జోరుగా ప్రచారం సాగుతోంది. కాగా కాంగ్రెస్ అభ్యర్థులు లక్ష్యల్లో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన మెజార్టీలో కొంత ఓటు బ్యాంకు తగ్గినా సునాయస విజయమే సాధిస్తామన్న ధీమాలో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఇదిలా ఉండగా ... ఓటర్ల నాడి అంతుచిక్కని పరిస్థితి నెలకొనడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 66.90 శాతం, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 75.85 శాతం, 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 66.83 శాతం, మునుగోడు అసెంబ్లీ స్థానంలో 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 78.02 శాతం, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 92.47 శాతం, 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 83.71 శాతం, భువనగిరి అసెంబ్లీ స్థానంలో 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 81.79 శాతం, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 90.37 శాతం, 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 82.71 శాతం, నకిరేకల్ అసెంబ్లీ స్థానంలో 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 75.92 శాతం, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 87.84 శాతం, 2024లో జరిగిన 77.11 శాతం తుంగతుర్తి అసెంబ్లీ స్థానంలో 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 72.18 శాతం, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 88.27 శాతం, 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 74.06 శాతం, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 80.36 శాతం, 2023లో జరిగిన అసెంబ్లీ 91.18 శాతం, 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 82.81 శాతం, జనగామ అసెంబ్లీ స్థానంలో 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 68.22 శాతం, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 86.39 శాతం, 2024లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 74.68 శాతం చొప్పున పోలింగ్ నమోదు అయ్యింది. ఇదిలా ఉండగా మే 13న జరిగిన 17 లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా రాష్ట్రంలోనే అత్యధిక పోలింగ్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం 76.78 శాతం నమోదైంది. పోలింగ్ అత్యధిక శాతం పోల్ అవ్వడంతో ఎవరికి కలిసివస్తుందోనని అంతుచిక్కడం లేదు. మరో 17 రోజులు గడిస్తే తప్ప అభ్యర్థుల్లో నెలకొన్న టెన్షన్ తొలగిపోదు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురు యువకులు మృతి

మొదటి పేజీ తరువాయి



శుక్రవారం ఉదయం వెలిమినేడు నుంచి చౌటుప్పల్‌లోని శ్రీని రసాయనఫార్మా పరిశ్రమలో పనిచసేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఈ క్రమంలో మండలంలోని సుర్కంటిగూడెం స్టేజి వద్దకు రాగానే రోడ్డు ప్రక్కన అజాగ్రత్తగా నిలిపి ఉంచిన ఏపి 39 డబ్ల్యూ6165 నెంబర్ గల డిసిఎం వాహనాన్ని ప్రమాదవశాత్తు వెనుక నుంచి ఢీకొట్టారు. దీంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సురేంద్రకుమార్ (23) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రగాయాలైన పంకజ్, ప్రమోద్‌లను చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రమోద్ (20) మృతి చెందారు. మృతుడి సోదరుడు సంత్‌లాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# రక్తపోటు రహిత సమాజ స్థాపన కోసం పాటుపడాలి





: డిఎంహెచ్ఓ డా॥వై.పాపారావు

<u>చౌటుప్పల్, మే 17 ప్రభాతవార్త</u>

భారత్‌లో అధిక రక్తపోటు మూలంగా అధిక మంది మృత్యువాత పడుతున్నారని జిల్లా వైద్యాధికారి డా॥వై.పాపారావు అన్నారు. ప్రపంచ కర్తపోటు దినోత్సవం సందర్భంగా స్థానిక సిహెచ్‌సిలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తపోటు రహిత సమాజ స్థాపనం కోసం పాటుపడాలని, బిపితో గుండెపోటు మరణాలు పెరగుతున్నాయని, ఏటా దేశంలో అధిక రక్తపోటు వల్ల వచ్చే గుండె పోటు, పక్షవాతంతో 16 లక్షల మంది మృత్యువాత పడుతున్నారన్నారు. గుండెపోటును అరికట్టడంలో మెట్టుమొదటిది బిపి క్రమబద్ధీకరణతోనే సాధ్యమౌతుందన్నారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన రక్తపోటును ఖచ్చితంగా కొలవండి.. నియంత్రించండి.. ఎక్కువ కాలం జీవించండి అన్న నినాదంతో ముందుకు సాగాలన్నారు. సాదారణంగా బిపి 120/80 ఉండాలని, ఇప్పుడున్న ఆహారపు ఆలవాట్లు మూలంగా బిపి రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందన్నారు. 2025నాటికి దేశంలో బిపి రోగుల సంఖ్యను 25 శాతం తగ్గించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించిందని, మంచి ఆహారపు అలవాట్ల మూలంగానే అరిటకట్ట వచ్చన్నారు. పొగ తాగడం, మద్యం సేవించడం మానుకోవాలని, మాంసాహారం, ఉప్పు, మసాలాలు, బేకరీ ఫుడ్‌ను పూర్తిగా తగ్గించు కోవాలన్నారు. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకుంటూ యోగా, వ్యాయమాలు, వాకింట్, సైక్లింగ్, లాఫింగ్ తెరపి, పిల్లలతో గడపాలన్నారు. రోజుకు 8 గంటలు నిద్ర పోవడం, టీవీ, సెల్‌ఫోన్ల వాడకం తగ్గించడం తదితర విషయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి వాతావరణం ఆహ్లాదకరంగా మార్చుకోవడం చేయాలన్నారు. బిపి రోగుల సంఖ్యను తగ్గించడానికి ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటింటికి వచ్చి బీపీని చెక్ చేయాలని, 18 సం.రాల పైబడిన వారందరూ తప్పకుండా బిపిని చెక్ చేసుకుంటూ విధిగా వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య నియమాలను పాటించడంతో రక్తపోటు, గుండెపోటుతో వచ్చే మరణాలను అరికట్టవచ్చన్నారు. అనంతరం పట్టణంలోని పలు ప్రైవేటు ఆస్పత్రులపై ముమ్మరంగా దాడులు నిర్వహించి లింగ నిర్ధారణ, ఆపరేషన్ల విషయాలపై తనిఖీలు నిర్వహించారు. నిబంధనలను ఉల్లాంఘించిన ప్రైవేటు ఆస్పత్రుల యాజమానులకు నోటీసులు జారీ చేశామని, నెల రోజుల వ్యవధిలో తమ వివరణ ఇవ్వాలని కోరినట్లు టాస్క్‌ఫోర్స్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా॥రామకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా॥యశోద, డా॥. శిల్పిని, ఎం.సుమన్ కల్యాణ్, డా॥కాటం రాజు, వైద్యులు, ఎంఎల్‌హెచ్‌పిలు, డిఈఎంఓ మధసూదన్, సిహెచ్ఓ చంద్రశేఖర్, సిహెచ్ఓ నాగేష్, హెచ్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిహెచ్ఈఓ జి.ఇస్తారి, సత్యనారాయణ, ఎస్‌యుఓ అశోక్, పిహెచ్‌ఎన్ శశికళ, సిబ్బంది తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## తప్పిన పెను ప్రమాదం

-రోడ్డు పక్కన విద్యుత్ స్థంబాన్ని గుద్దిన ఆటో

<u>మునగాల ప్రభాతవార్త:</u>



మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామ శివారులో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఆటో ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మునగాల నుండి వెలిదండ వైపు వెళ్తున్న ఆటో మార్గ మధ్యలో తిమ్మారెడ్డి గూడెం గ్రామ శివారులో రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఆటో ఢీకొట్టడంతో ఆ స్తంభం విరిగి రోడ్డుపై అడ్డంగా పడిందని ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ప్రయాణికులకు ఏమి జరగకకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు తెలిపారు. రోడ్డు వేసేటప్పుడు గుత్తేదారు స్తంభాలను తొలగించుకుండా రోడ్డు వేయడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన వేయాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులకు సబ్సిడిపై పచ్చిరొట్ట ఎరువులు, విత్తనాలు అందజేత

<u>చిట్యాల రూరల్, మే 17, ప్రభాతవార్త:</u>

వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు వాన కాలానికి సంబంధించిన భూమిని సారవంతం చేసేందుకు ఉపయోగించే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలు సబ్సిడీపై అందజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులు పచ్చిరొట్ట పంటను పెంచి, భూమిని కలియ దున్నడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బనం పెరిగి భూమి సారవంతమైన ఎక్కువ దిగుబడిని పొందవచ్చన్నారు. ఈ విత్తనాలు చిట్యాల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంకార్యాలయం అందుబాటులో ఉన్నాయన్నారు. జీలుగ మొత్తం బ్యాగు ధర రూ. 2790 కాగా సబ్సిడీ కింద రూ. 1116లు, జనుము బ్యాగు ధర రూ. 3620కాగా సబ్సిడీ కింద రూ. 1448లకే



అందిస్తున్నామన్నామని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు జీరాక్స్ ప్రతులను తీసుకువచ్చి సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పొందాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలను తెలుసుకోవడానికి మీ దగ్గరలోని రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ)ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## పాము కాటుతో యువనేత మృతి

<u>నార్కట్‌పల్లి, మే 17</u>

<u>ప్రభాతవార్త</u>



భారతీయ జనతా పార్టీ జిల్లా దళిత మోర్చాకార్యదర్శి , ప్రజాసేవకుడు ,నార్కట్‌పల్లి 6వ వార్డు మాజి వార్డు సభ్యులు శేపూరి రాజు శుక్రవారం మండల కేంద్రంలో పాముకాటుకు గురై అకాల మరణం చెందారు.తనను పాము కాటువేసిన స్పర్శకూడా లేనందున వెంటనే చికిత్సకు వెళ్ళకపోవడంతో ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది.కాగా అందరి నోళ్ళలో నాలుకలా ఉండి వార్డు సభ్యుడైనా ఏనాడు గొప్పలకు పోకుండా స వ్యయంఉపాధితో జీవనం సాగిస్తూ ఉన్న రాజు మృతి పట్ల పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.అన్ని వర్గాల ప్రజలకు ఎల్లవేళలా వారి వారి అవసరాలకు అండగా నిలిచిన రాజు తమ మధ్యలో లేడనే విషయం తెలుసుకుని పట్టణ ప్రజలు కూడా బాధాతప్త హృదయంతో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.బిజెపి సినియర్ సిటిజెన్ సెల్ జిల్లా కన్వీనర్ పాల్వాయి భాస్కర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్, ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు ఆస్పత్రి వద్దకు భారీగా చేరుకుని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని కోరుకున్నారు.

# సేంద్రీయ వ్యవసాయ సాగుపై రైతులకు సదస్సు

<u>చౌటుప్పల్, మే 17 ప్రభాతవార్త</u>

భారత దేశంలో రైతు ప్రాముఖ్యతను చాటి చెప్పాలన్న లక్ష్యంతో భారత్ సేవా సహకార సంస్థ పేరుతో బసవరాజు శ్రీనివాస్ సేవా సంస్థ ముందుకు సాగుతుందని ఆ సంస్థ ప్రతినిధి బొబ్బిళ్ల మురళి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతుల ప్రాముఖ్యతను చాటి చెప్పడం కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్, నారాయణపురం, మునుగోడు, వలిగొండ, రామన్నపేట, గుర్రంపోడు మండలాల్లో ఉన్న చిన్న, సన్నకారు రైతుల కోసం రాబోయే ఖరీఫ్ సీజన్లో నాణ్యమైన పత్తి విత్తనాలు ప్రభుత్వ అనుమతి ఉన్న కంపెనీల వారిని వారితో అవగాహన కల్పించేందుకు



ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 19వ తేదీన సానిక జిఎస్ఆర్ గార్డెన్స్‌లో రైతులకు సేంద్రీయ ఎరువుల వాడకం, వ్యవసాయ సాగు, తదితర సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించేందుకు సదస్సును ఏర్పాటు చేసిటన్లు ఆయన తెలిపారు. ఈ సదస్సు డా॥వెలది పురుషోత్తం శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మేధావులు, రైతు శాస్త్రవేత్తలు, అభ్యుదయ యువ రైతులు, మహిళా రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.


**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL - MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI**
**I.A.No. 838 OF 2023**
**IN**
**O.S No. 92 OF 2023**

BETWEEN:
**Vangala Anjali and another**
**...Petitioners/Plaintiffs**
AND
**Darga Mallikarjun Reddy and others**
**...Respondents/Defendants**

To,
**P. Kodanda Ram Reddy,** S/o. Late P. Papi Reddy, Aged about 72 years, Occ: Retd.Employee, R/o Velupupally,Nalgonda District.
**...RespondentNo.2/Defendant No.2**

That the Petitioner/Plaintiff has filed the above **I.A. No. 838 of 2023 in O.S. No. 92 of 2023 (Old O.S. No. 2745 of 2019)** against you and you have been avoiding toreceive the notice from the Honourable court and that the Honourable court was pleased to issue notice to you by way of substituted service, by way of publication of notice in news paper. Therefore, you are hereby directed to appear before the said Honourable court on **21-06-2024 at 10.30 A.M** either in person or through your counsel failing which the matter will be decided by the court as per law in your absence.

(BY THE ORDER OF THE COURT)
**N. BHUJANGA RAO**
**Advocate**
Flat No.101, Padmavathi Towers
Street No.19, Tarnaka
Secunderabad - 17


# తడిసిన ధాన్యంను పూర్తిగా కొనుగోలు చేయాలి : సిపిఎం

<u>చౌటుప్పల్, మే 17 ప్రభాతవార్త</u>

రైతులు విక్రయించుకుందనేందుకు కల్లాల్లోకి తీసుకువచ్చిన ధాన్యం అకాల వర్షం మూలంగా పూర్తిగా తడిసిపోయిందని, తడిసిన ధాన్యంను భే షరతుగా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు శుక్రవారం స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత 40 రోజుల నుంచి మార్కెట్‌కు వచ్చిన ధాన్యంను కాంటాలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారన్నారు. దీంతో రైతులు ధాన్యం తడిసి ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఎలాంటి షరతులు లేకుండా పూర్తి స్థాయిలో తడిసిన ధాన్యంను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి.పాష్యా, ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, ఉష్కాగుల శ్రీను, బత్తుల దాసు, బావాండ్లపల్లి స్వామి, బత్తుల లక్ష్మయ్య, నెల్లికంటి నర్సింహా, బొమ్మకంటి కృష్ణ, గుణమోని రాములు, కలకుంట్ల శివకుమార్ తదితరులున్నారు.



# కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై ఫిర్యాదులు నిరాధారం

-యాజమాన్యంపై కక్ష సాధింపు కోసమే ఆరోపణలు
-గ్రామీణ ప్రాంత విద్యార్థినీలకు విద్యనందిస్తున్న కళాశాలకు అనుమతులు ఇవ్వండి
-జేఎన్టీయూ వీసీ, రిజిస్ట్రార్‌లకు వినతి పత్రం అందజేసిన ఎల్‌హెచ్ పీఎస్ నాయకులు

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:**



కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై కొందరు వ్యక్తులు చేసిన ఫిర్యాదులు నిరాధారం అని ఎల్‌హెచ్ పిఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట్యా నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు నాయక్‌లు అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లకు కళాశాలకు ఎఫ్ఎస్‌సీ బృందం సందర్శన, 2024-25 విద్యాసంవత్సరానికి అనుబంధ గుర్తింపు ఇవ్వాలని వినతి పత్రం అందజేసి, విసి, రిజిస్ట్రార్‌లకు దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వర్గాల బాలికలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న ఏకైక కళాశాల కిట్స్ కళాశాల అని తెలిపారు. ఉద్దేశ పూర్వకంగా యూనివర్సిటీలో విద్యార్థి సంఘ నాయకుడిగా చలామణి అవుతున్న వ్యక్తి గ్రామీణ ప్రాంతా విద్యార్థులు చదివే కళాశాలకు అనుమతులు రాకుండా ఫిర్యాదులు చేశాడని తెలిపారు. బేటి పడావో బేటి బచావో అనే నినాదానికి అనుగుణంగా కళాశాల బాలికలకు ప్రమాణాలతో కూడిన విద్యనందిస్తుందన్నారు. కళాశాల యాజమాన్యం ఎంతోమంది పేద విద్యార్థినీలకు విద్యతో పాటు ఉచిత వసతి కూడా కల్పించిందని చెప్పారు. కళాశాల నుండి వందలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యాలభ్యసించి ఉన్నత లక్ష్యాలకు చేరుకున్నారని తెలిపారు. వ్యక్తిగత కారణాలతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, వారి ఆరోపణలు పరిగణలోకి తీసుకోకుండా కళాశాలకు క్లీన్ చీట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో తమ గిరిజన బడుగు బలహీన వర్గాల ఆడ పిల్లలు వందలాది మంది నష్ట పోతారని తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు అండగా ఎల్‌హెచ్‌పీఎస్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వరరావు నాయక్ పాల్గొన్నారు.

# ఈదురుగాలులకు నేలరాలిన మామిడి, నిమ్మకాయలు

**నడిగూడెం,మే17, ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం రాత్రి వీచిన ఈదురుగాలులకు భారీ వర్షానికి మామిడి, నిమ్మకాయలు నేలరాలాయి. ఈ నెలలో నాలుగు సార్లు ఈదురు వీచడంతో మామిడి, నిమ్మకాయలు నేలపాలు అయ్యి తీవ్రంగా నష్టపోయామని పండ్ల తోటల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రామాపురం, ఎక్లాస్కాన్‌పేట, తెల్లబెల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, గోపాలపురం, కరివిరాల, కేశవాపురం గ్రామాల్లో సుమారు 1500ల ఎకరాల్లో మామిడి, నిమ్మతోటలను సాగు చేశారు. పంట చేతికి వచ్చే సమయానికి ఈదురుగాలులు వీచడంతో ఆరుగాలం కష్టించి పండించిన పంట నేలపాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదంటున్నారు. పండ్ల తోటలను కాంట్రాక్టుకు తీసుకున్న వారి పరిస్థితి అధ్వానంగా తయారైంది. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం ఇవ్వాలని రైతులను ఆదుకోవాలని పండ్ల తోటల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు.

# కేజీబీవీలో అడ్మిషన్లు ప్రారంభం

**మునగాల ప్రభాతవార్త:**

కేజీ బివిలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రత్యేక అధికారి సునీత రాణి అన్నారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మునగాల మండల కేంద్రంలోని కేజీ బివి పాఠశాలలో ఆరవ తరగతి 40 సీట్లు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. అర్హత కలిగిన విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు పౌష్టిక విలువలు కలిగిన ఆహారం అందిస్తూ విద్య బోధన అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# రాజు మృతి పట్ల సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి పట్టణ 6వ వార్డు మాజీ వార్డు సభ్యులు శేపూరి రాజు శుక్రవారం పాముకాటుతో అకాల మరణం చెందిన విషయం తెలుసుకుని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నార్కట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్ గౌడ్ మరియు పార్టీ యువ నాయకులు.అందిరితో కలుపుగోలుగా ఉండే యువ నాయకుడు ఇక తమ మధ్యలేడనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని పార్టీల కతీతంగా ఇతర పార్టీల నాయకులు కూడా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

# అక్రమంగా కుమ్మర ఆము కూల్చివేత

కుల వృత్తులు చేసుకునే వారిపైన ఇంత చిన్న చూపా
బాధితులపై బెదిరింపు చర్యలు

**గుర్రంపోడ్, మే 17, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండల పరిధిలో గల కేతేపల్లి గ్రామానికి చెందిన కాసర్ల అలివేలు భర్త హనుమంతు వృత్తి కుండలు చేయడం మరియు వ్యవసాయం వీరికి సర్వే నెంబర్ 164లో ఉన్నటువంటి భూమిలో 4 గుంటలు భూమిలో గత 60 సంవత్సరాలుగా తాతల కాలం నుండి కుమ్మర ఆము ఏర్పాటు చేసుకొని కుండలు వేసి వారసత్వంగా జీవనం కొన సాగిస్తున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన చల్లమల్ల యాదగిరిరెడ్డి తండ్రి బుచ్చిరెడ్డి వృత్తి పోస్ట్‌మాన్ ఉద్యోగం చేస్తున్నారు. చల్లమల్ల యాదగిరిరెడ్డి బుధవారం మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో జెసిబి తీసుకొచ్చి ఆ కుమ్మర ఆము ఉన్న స్థలం తనదంటూ అక్కడ ఉన్న గుడిసెను మరియు గోడలను జెసిబితో మొత్తం కూలగొట్టించడం జరిగింది. ఆది చూసిన కాసర్ల అలివేలు అడ్డుకోవడానికి పోతే తన పైన చేయి చేసుకొని ఇష్టానుసారంగా మాట్లాడడం జరిగింది. అలాగే మీరు ఇలా చేస్తే మీకు తగిన శాస్తి చేస్తానంటూ బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నాడని వాపోయారు. అయితే గత ఏప్రిల్ నెలలో మండల రెవిన్యూ ఆఫీసు నుండి చల్లమల్ల యాదగిరి రెడ్డికి నోటీసు కూడా రావడం జరిగింది. మాదగిరి రెడ్డికి ధరణిలో చూపించినట్లు సర్వే నెంబర్ 148లో గల 6 గంటల భూమికి హక్కుదారుడుగా ఉన్నారు. కానీ ఈ 4 గంటల భూమిపై ఎలాంటి పత్రాలు లేనందువలన కుమ్మరామును చేసుకునే స్థలం చలమల యాదగిరి రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అయినా చల్లమల్ల యాదగిరిరెడ్డి బుధవారం రోజున దౌర్జన్యంగా కుమ్మర ఆమును కూల్చివేయడం జరిగింది. బాధితులు మండల పోలీస్ స్టేషన్‌లో పిటిషన్ పెట్టినా కూడా చల్లమల్ల యాదగిరిరెడ్డి అధికార పార్టీ మండల నాయకులు అండదండలతో పోలీస్ స్టేషన్‌లో కూడా ఎటువంటి ప్రయోజనం లేకుండా చేస్తున్నారు. అలాగే బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని మాకు ప్రాణహాని ఉందని మాకు ఎలాంటి హాని జరగకుండా రక్షించాలని కోరుకున్నారు.




# ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

**నడిగూడెం,మే17, ప్రభాతవార్త :**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని మండల సిఐటియూ కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. ఉపాధి హామీ పథకంలో చోటు చేసుకుంటున్న అవకతవకలపై ఈ నెల 31న మండల కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మే 24 నుంచి జూన్ 8 వరకు ఉపాధి హామీ చట్ట రక్షణకై మోటార్ సైకిల్ యాత్రలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 10న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని రోజు రోజుకు నిర్వీర్యం చేస్తుందన్నారు. దీంతో కూలీలకు నష్టం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకుని వస్తూ కూలీల నోట్లో మట్టి కొడుతుందని అన్నారు. పథకాన్ని రక్షించుకునేందుకు ఆందోళన చేపడుతున్నట్లు వెంకన్న పేర్కొన్నారు.

# ఆరు గ్యారెంటీల పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలి

-సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పథకాల హామీలతో అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన ప్రతి హామీ డిసెంబర్ 9వ తారీఖు నాడే అమలు చేస్తానని, తదుపరి 6 గ్యారంటీలకు చట్టబద్ధత చేసి అధికారం చేపట్టిన వంద రోజులలో పూర్తిస్థాయిలో అమలు చేస్తానని చెప్పి, తదుపరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ వల్ల పథకాలు అమలు చేయడానికి అడ్డంకి ఏర్పడిందని, ఇప్పుడు ఎన్నికలు అయ్యాయి కాబట్టి ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి, అర్హులైన పేదలకు అండగా నిలవాలని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా విలేకరులకు తెలియజేశారు.

# వైభవోపేతంగా శ్రీరఘునాధస్వామి వారి మాసకళ్యాణం

**అనంతగిరి ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో గల శ్రీ రఘునాధస్వామి ఆలయంలో శుక్రవారం నుండి ప్రారంభం అయిన మాస కళ్యాణోత్స వము కార్యక్రమం దిగ్విజయంగా జరిపించారు. ఇక నుండి ప్రతినెల శుద్ధ నవమి నాడు కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది, శుక్రవారం ఒరుగంటి రమేష్-లక్ష్మీ దంపతులు కళ్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు, సాధు బ్రహ్మానందం, కక్కిరేణి రామారావు, కక్కిరేణి ప్రభాకర్, దేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, అర్చకులు పాల్గొన్నారు.

# నేడు సబ్బండ కులాల సమ్మేళనంను విజయవంతం చేయాలి



**నల్లగొండ అర్బన్, మే 17, ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణంలోని ఎస్‌బిఆర్ గార్డెన్లో ఈ నెల 18 తేదీన సాయంత్రం 3.30 గంటలకు సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించాలన్న సబ్బండ కులాల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు దుబుకు లక్ష్మీనారాయణ, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేల పట్ల సత్యనారాయణలు పిలుపునిచ్చారు. నీళ్లు నిధులు నియామకాలు ప్రధాన లక్ష్యంగా సకల జనులు పోరాటం ఫలితంగా తెలంగాణ రాష్ట్రము సిద్ధించిందని, సామాజికంగా తెలంగాణలో అత్యధిక ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలులను అన్ని రాజకీయ పార్టీలు విస్మరించాయని ఎండి నజీరుద్దీన్ అన్నారు. జనాభా ప్రాతిపదికన సంపద పంపిణీ జరగాలని చట్టసభలలో సబ్బండ కులాలకు, కుల, మత వర్గాలకు ప్రాతినిధ్యం, సమన్యాయం, బీసీ కూలగలను జరగాలని కే పర్వతాలు అన్నారు. సామాజిక న్యాయ ఎజెండాగా జేఏసీ పని చేస్తుందని వారన్నారు. ఈ సమావేశానికి సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, రాష్ట్ర ముక్య నేతలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి మేధావులు, విద్యావంతులు, మహిళ మనులు, అఖిల పక్ష రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, యువజనులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి ప్రమీల, చాంద్ పాషా, వంగూరి సత్యనారాయణ యాదవ్, పగిళ్ల కృష్ణ, బొజ్జ దుర్గయ్య వల్ల కీర్తి శ్రీనివాస్, షకీల్, అరుణ్ కుమార్ వంటేపాక యాదగిరి వివిధకుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఘనంగా ఆరాధన కార్యక్రమం

**చండూరు,17మే,ప్రభాతవార్త:**



శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చండూరు మున్సి పాలిటీలో గల వీం బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశేష సేవ ,సేవా బృందం ఆధ్వర్యంలో స్వామివారి చిత్ర పటానికి పూలతో పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి అచ్చయ్య,బోడ రామలింగం,చిన్నగాని పెంటయ్య, నక్కపోతు వెంకయనయ, పులిపాటి గోపయ్య,వేమనపల్లి కేశవరావు, సంగు జానయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ

**...జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్**

**మర్రిగూడ,17మే,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ శుక్రవారం క్షేత్ర పర్యటన చేశారు.ఈ సందర్భంగా మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు,రైతు సేవా సహకార సంఘం నిర్వాహకులు అందరూ ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. పచ్చి రెట్ట ఎరువులు రైతు సేవా సహకార సంఘంలో రైతులకు సబ్సిడిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. వాటి సబ్సిడీ పోగా రైతు జీలుగా 30 కెజిలకు రూ.1116, జనుము40 కెజిలకు రూ.1448 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రైతులు పత్తి,వరి ఇతర విత్తనాలను తప్పనిసరిగా లైసెన్స్ ఉన్నటువంటి దుకాణాలో మాత్రమే కొనుగోలు చేసి, వాటికి సంబందించి బిల్లులు,విత్తనాలు విత్తిన తరువాత ఖాళీ ప్యాకెట్‌లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు.విత్తనాల కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబందిత వ్యవసాయ అధికారులను సంప్ర దించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## చండూరులో కుక్కల స్వైరవిహారం

**..బాటసారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వీధి కుక్కలు**

**చండూరు,17మే,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తూ పాదచారులను,వాహనదారుల వెంట పడుతూ భయభ్రాంతులుకు గురిచేస్తున్నాయి. మెయిన్ రోడ్డు వెంట,మటన్ ,చికెన్ షాపుల వద్ద అటూ ఇటూ తిరుగుతూ పాదచారుల వెంటపడుతూ, వాహనాలకు అడ్డుగా తిరుగుతున్నాయి. దీంతో వాటి వల్ల బైక్ పైనుండి వ్యక్తులు పడిన సంఘటనలు చాలా ఉన్నాయి. కుక్కలను నివారించాల్సిన సంబందిత అధికారులు సాంకేతిక కారణాలు చూపిస్తూ తమకు సంబంధం లేదని అంటున్నారు.దీనితో ప్రజలు చేసేదిమిలేక కుక్కలకు భయపడి జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది.పాఠశాలలకు వెళ్లే పిల్లలకు తల్లిదండ్రులు హెచ్చరికలు చేస్తున్నారు.తక్షణమే సంబందిత అధికారులు స్పందించి కుక్కలను నివారించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చిన్నారి వైద్యానికి ఆపన్నహస్తం

**నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త**

చిన్నారి గేండె వైద్యానికి ఆపన్నహస్తం అందించింది ఆపద్భాంధవ్ ఫౌండేషన్.పట్టణానికి చెందిన ఆపద్భాంధవ ఫౌండేషన్ సభ్యులను తమ కూతురు గుండె ఆపరేషన్ కోసం సంప్రదించిన తండ్రికి అండగా నిలిచారు ఫౌండేషన్ సభ్యులు.వివరాలలోకి వెళ్ళగా నల్లగొండకు చెందిన చిలుకూరి శంకరాచారి స్వాతి దంపతులకు జన్మించిన ఏడాది పాప రేణుశ్రీకు గుండెలో రంధ్రం ఉందని తెలిసి తన సర్వస్వం అమ్మి చిన్నారి వైద్యానికి ఖర్చు చేశారు తల్లిదండ్రులు.హైద్రాబాదులోని రెయిన్‌బో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారికి ఇప్పటికే ఆరు లక్షల రూపాయల వైద్యం జరిగింది ఇంకా నయం కాలేదని, వెంటనే శస్త్ర చికిత్స చేయాలని దానికి నాలుగు లక్షల రూపాయలు అవసరమున్నందున ఆర్థిక సహాయం అందించాలని కోరగా వెంటనే స్పందించి ఆపద్భాంధవ ఫౌండేన్ సభ్యులు తమకున్న పరిచయాల ద్వారా రూ.43 వేల రూపాయలను సేకరించి స్థానిక ఎస్సై అంతిరెడ్డి చేతుల మీదుగా శంకరాచారికి అందజేశారు.యువకులు ఉత్సాహంగా పని చేసి



చిన్నారికి ఆసరాగా నిలిచినందుకు గాను ఎస్సై వారిని అభినందించారు. చిన్నారికి త్వరగా నయం కావాలని, ఆమెకు ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరీ ధన్యవాదాలు తెలిపారు ఫౌండేషన్ సభ్యులు.కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు పంజాల శశి కుమార్, ఉపాధ్యక్షుడు పొట్టపంగి గణేష్, కార్యదర్శి జక్కల స్వప్న, సభ్యులు బాజ అరుణ్, కట్టబోయిన శివ కుమార్, కానిస్టేబుల్ శ్రీనివాస్, చెరుకు శ్రీకాంత్, బుద్ధ శ్రీకాంత్, అనిల్ కుమార్, హరీష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్

**నకిరేకల్, మే 17, ప్రభాతవార్త :**



నకిరేకల్ పట్టణం 4వ వార్డు సంతోష్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చాప రమేష్ - ఉష కుమార్తె మరియు కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మరియు నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగికార్ పరమేష్, చెంచల యాదగిరి, పగిళ్ల వెంకన్న, ఎల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గంధం యాదగిరి, పులిపాటి శ్రీనివాస్, గంధం సుధాకర్, చందర్, సుకన్య, లలిత, మయూరి తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యం, చిత్రలేఖనంపై విద్యార్థులకు శిక్షణ

**చిట్యాల రూరల్, మే 17, ప్రభాతవార్త:** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని గుండ్రాంపల్లి గ్రంథాలయం మరియు సమాచార కేంద్రంలో గత 18 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిభిరంలో భాగంగా శుక్రవారం ప్రముఖ సాహితీవేత్త, చిత్రకారుడు ఏభూషి నరసింహ విద్యార్థులకు చిత్రలేఖనంలో మెళకువలను నేర్పారు. తాను చిత్రాలను స్వయంగా వేస్తూ విద్యార్థులతో సాధన చేయించారు. తెలుగు సాహిత్య, భాషా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిస్తూ పాటలు పాడారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రంథాలయ చైర్మన్ అనుముల శ్రీనివాస్ శాలువాతో సత్కరించి, గ్రామ చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో గరిషె అంజయ్య, బొడిగె కీర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 24న నూతన ఎంపిపి ఎన్నిక

**మర్రిగూడ,17మే,ప్రభాతవార్త:**

ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు ఈ నెల 24న మర్రిగూడ మండల కార్యాలయం నందు ఖాళీగా ఉన్న ప్రెసిడెంట్,నూతన ఎంపిపి ఎన్నిక జరుగనుందని మర్రిగూడ ఎంపిడివో జిసి మున్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 24వ తేదీ ఉదయం 11 గంటలకు మండల కార్యాలయంలో ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు.

## బాలింత మహిళలకు, పిల్లలకు దుస్తులు పంపిణీ

**హుజూర్‌నగర్‌టౌన్ మే 17 ప్రభాతవార్త** ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి పురస్కరించుకొని వాసవి క్లబ్ వాసవి వనితా లెజెండ్‌ల ఆధ్వర్య ంలో శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న బాలింత మహిళలకు చీరెలు, చిన్నారులకు జుబ్బాలు అందించారు. కామిశెట్టి శ్రీకాంత్ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా లెజెండ్ క్లబ్ అధ్యక్షురాలు పబ్బతి స్రవంతి, కోశాధికారి తమ ్మన సుజాత, సోమిశెట్టి స్రవంతి, వాసవిక్లబ్ అధ్యక్షులు ఉప్పాల రాంనరేష్, కోశాధికారి ఉప్పలంచు సతీష్, 4వ వార్డు కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, వూరె వెంకయ్య, చేపూరి అనంత రాములు, బూరుగ శ్రీను, మాశెట్టి చిరంజీవి, ముక్కా పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులూ ...!! నా గండి పూడ్చరూ.. !!!





..తానేదార్‌పల్లి గుర్రం బీడు చెరువు ఆత్మఘోష

*మర్రిగూడ,17మే,ప్రభాతవార్త:*

మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల తానేదార్‌పల్లి శివారులో ఉన్న గుర్రం బీడు చెరువు తన ఆత్మఘోషను ఇరిగేషన్ అధికారులతో మొరపెట్టుకుంది.ఇటీవల కురిసిన నీటితో తాను నిండిపోతున్నానని , రైతులకు పంటలు పండించుకొని తోటల పెంపకం కోసం తాను భూగర్భ జలాలు పెంచడం కోసమే గత 30,40 సంవత్సరాల క్రితం నల్లగొండ జిల్లా ఇరిగేషన్ అధికారులు లక్షల రూపాయలతో తనను నిర్మించారని శుక్రవారం గుర్రంబీడు చెరువు ధ్వంసం అయిన ఒక భాగాన్ని పరిశీలించిన ఇరిగేషన్ అధికారులతో తమ ఘోషను వినిపించుకుంది.

సర్వే నెంబర్ 656లో అప్పటి ప్రభుత్వం తనను 500 మీటర్ల పొడవు నిర్మించాలని వందల ఎకరాలకు 20,30మందికి పైగా రైతన్నలకు జీవాధారంగా తన కడుపులో ఉన్న నీటిని భూగర్భ జలాలుగా పంపిస్తూ చెరువులు, బావులను ఎండిపోకుండా కాపాడుతున్నానని ఘోషిస్తోంది. అందుకోసం కొందరు అక్రమ కబ్జా కోరుల చేతిలో ఒక పక్క ధ్వంసం అయ్యానని వెంటనే పున: నిర్మాణం గావించి రానున్న వర్షాకాలంలో పూర్తిగా నిండినట్లయితే నీరు వృధా పోకుండా గండిని పూడ్చివేసి సంరక్షించాల్సిన బాధ్యత జిల్లా నీటిపారుదల శాఖ అధికారులపై ఉందని, తనకు రక్షణ చర్యలు చేపట్టాలంటూ గుర్రంబీడు చెరువు తన ఆత్మఘోషను రైతుల సమక్షంలో ఇరిగేషన్ అధికారులతో మొరపెట్టుకుంది.తన చెరువు కింద ఉన్న రైతులు వెంటనే పూడ్చివేసి ఆదుకోవాలని కోరింది. ఈ కార్యక్రమంలో కడారి ఎర్రయ్య, మునగాల శ్రీనివాసరావు, పోచమ్మ,బండి లక్ష్మయ్య, మమత, నరసింహ, సోమయ్య, పగడాల యాదయ్య, అంజయ్య, జంగమ్మ,అలివేలు, తదితరులు ఉన్నారు.

## మునుగోడు వార్త

## విద్యావ్యవస్థలో మార్పు రావాలంటే..

### ...ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికే ఓటు వేయాలి

...మాదగోని



**చండూరు రూరల్,17మే,ప్రభాతవార్త:** దశాబ్దాలుగా విద్యావ్యవస్థలో పట్టిన బూజు వదలాలంటే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ విజయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాదగోని నాగార్జున అన్నారు. సమకాలీన జీవన విధానంలో ఒక్క పుస్తకం నాలెడ్జ్ సరిపోదని, బయట సమాజంలో అన్ని రకాల విజ్ఞానాన్ని నేర్చుకుంటూ సంస్కారం అలవడితేనే ఆ వ్యక్తి పరిపూర్ణుడు అవుతాడన్నారు. నేటి విద్యా వ్యవస్థలో మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.అటువంటి వ్యక్తులను విద్యావ్యవస్థ ద్వారా మనం తయారు చేసుకోవాలని నాగార్జున సూచించారు.పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# నివాస భవనాలను తాకుతున్న విద్యుత్ తీగలు

...భయాంధోళనకు గురవుతున్న ప్రజలు

..విద్యుత్ ఏఈకి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

*చింతపల్లి,17మే,ప్రభాతవార్త:*





ఒక వైపు విద్యుత్ చార్జీల మోత..ఆ బిల్లు కట్టడం ఒక్క రోజు ఆలస్యం అయితే చాలు నిర్ధాక్షిణ్యంగా కనెక్షన్ తొలగిస్తారు.విద్యుత్ అధికారుల తప్పిదాలను మాత్రం ఏళ్ల తరబడి పట్టించుకోరు. చింతపల్లి మండల కేంద్రంలో విద్యుత్ స్థంబాల తీగలు ప్రమాదకరంగా భవనాలను తాకుతూ వెళుతున్నాయి. దీనివల్ల అనేక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అయినా విద్యుత్ అధికారులు కిమ్మనడంలేదు. చింతపల్లి మండల కేంద్రంలోని బిసి కాలనీలో 11 కెవి విద్యుత్ స్తంభాలతో స్థానికులు ఇబ్బందులు పడుతూ ఉన్నారని, ప్రమాదకరంగా ఉన్న కరెంటు వైర్లను తొలగించి ప్రజలకు ఏ హాని కలగకుండా మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు విద్యుత్ ఏఈ మురళి కృష్ణకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఇంటి గోడలకు ఆనుకునే విదంగా ఉన్న విద్యుత్ తీగలతో భయాంధోళనకు గురవుతున్నామన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆంధోళన వ్యక్తం చేశారు.ఇంటికి అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, విద్యుత్ శాఖ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలను సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసి తమ ప్రాణాలు కాపాడాలని వేడుకుంటున్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తీసి ఇతర ప్రాంతాలలో ఏర్పాటు చేయాలన్నారు.బిల్లు కట్టడం ఆలస్యం అయితే చాలు నిర్ధాక్షిణ్యంగా కనెక్షన్ తొలగిస్తారు కానీ వారి తప్పిదాలను మాత్రం ప్రజలు గుర్తు చేస్తున్నప్పటికీ విద్యుత్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, కనికరం చూపడంలేదని ఆరోపించారు.ఏడాదిలో పలుమార్లు విద్యుత్ ప్రమాదాల కారణంగా అనేక మంది ప్రాణాలను విడుస్తున్నా విద్యుత్ అధికారులలో మాత్రం మార్పు కనబడటం లేదని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సమస్యాత్మకమైన , ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను,విద్యుత్ తీగలను సరి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వెన్నం శేఖర్, ఉప్పల యాదయ్య,సముద్రాల నగేష్,గోవిందు రవికుమార్,గజ్జ అభినవ్, గూడెల్లి కోటేష్, పానుగంటి రాము, జాఫర్, కొప్పుల శంకర్, కొప్పుల రామకృష్ణ,గోవిందు శివ,పందుల నాగయన, నల్లవెల్లి సైదులు, శ్రీనాథ్,నవీన్ కుమార్, బిసి కాలనీ యువకులు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాది కూలీల పనులును పరిశీలించిన ఎంపిడివో

*మర్రిగూడ,17మే,ప్రభాతవార్త:*



కొండూరు గ్రామంలో ఉపాది పనులను శుక్రవారం మర్రిగూడ ఎంపిడివో జిసి మునయ్య పరిశీలించారు. 100 రోజుల పనులలో భాగంగా ప్రతి ఒక్కరూ పనులను సక్రమంగా నిర్వహించి పనులకు తగిన విదంగా పని రేట్లను పొందవచ్చని ఆయన సూచించారు. ఇందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపివో వెంకటేష్, ఈసి వివేక్ సాగర్, టెక్నికల్ అసిస్టెంట్ శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ జర్పుల బిచ్చు నాయక్, తాజా మాజీ ఉప సర్పంచ్ పాలకూర జంగయ్య, మేట్స్ ,ఉపాది కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో పేదరికానికి ఎంత కష్టమో..

...పైసా ఖర్చుపెడితే ప్రాణం నిలుస్తాది

...ఐసియులో బతుకు పోరాటం చేస్తున్న శివ

...ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులు

*మునుగోడు,17మే,ప్రభాతవార్త:*

**అయ్యో ఓ నిరుపేద కుటుంబానికి ఎంత పెద్ద కష్టం వచ్చి పడింది.**

నల్లగొండ జిల్లా మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన జీడిమడ్ల యాదయ్య-ఇందిరమ్మ రెండవ కుమారుడు శివ(20) గత నెల 26వ తేదీన స్నేహితులతో కలిసి ఓ పెళ్లి శుభకార్యానికి హాజరై తిరుగు ప్రయాణంలో కారు ప్రమాదానికి గురై నల్లగొండలోని ఐకాన్ ప్రైవేట్ హాస్పిటల్ ఐసియులో ప్రాణాపాయ స్థితిలో శివ బతుకు పోరాటం చేస్తున్నాడు. రెక్కాడితేగాని డొక్క నిండని నిరుపేద కుటుంబానికి చెందడంతో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు చూస్తూ గత నెల 30న "తమ్ముడి ప్రాణం కోసం అన్న కన్నీటి పర్యంతం" అనే కథనం ప్రభాత వార్త ప్రచురించింది.అందుకు మానవత్వంతో స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి 50వేల రూపాయలు,కీసర సిఐ ఏరుకొండ వెంకటయ్య 5వేల రూపాయలు, ఫోన్‌పే ,గూగుల్ పే ద్వారా 40వేల రూపాయలు ఆర్థిక సహాయంగా దాతలు అందజేశారు. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ బోలె శావలి,జబర్దస్త్ కమెడియన్ రాజమౌళి స్పందించి చికిత్స పొందుతున్న హాస్పిటల్‌కి యాడ్ ప్రోమో చేయగా, అందుకు హాస్పిటల్ యాజమాన్యం పారితోషికంగా ఇచ్చిన 2లక్షల రూపాయలను శివ చికిత్స నిమిత్తం హాస్పిటల్ యాజమాన్యానికి అందజేశారు. స్నేహితుల సహాయంతో రక్తదానం చేయగా, శివ తల మరియు కాలికి సర్జరీ ద్వారా చికిత్స అందించారు. ఇప్పటి వరకు 8లక్షల 70వేల రూపాయలు ఖర్చు అయ్యిందని ,వారం రోజుల్లో ఊపిరితిత్తులకు సర్జరీ చేయకపోతే శరీర భాగాలు విషంగా మారే ప్రమాదం ఉందని,ఇంకా 10 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలియజేయడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. పైసా ఖర్చు చేస్తే బతికే అవకాశం ఉంది. మానవత్వంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయు దాతల కోసం ఎదురు చూస్తున్నారు.దాతలు స్పందించి ఆర్థిక సహాయం చేసి ప్రాణాలను కాపాడాలంటూ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. **ఫోన్ పే,గూగుల్ పే నెంబర్: 7013107686**




వార్త
తమ్ముడి ప్రాణం కోసం అన్నకన్నీటి పర్యంతం
..రోడ్డు ప్రమాదంలో ఛాతి ఎముక విరిగి ఊపిరితిత్తులకు గాయాలు
...ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చావు బతుకులతో పోరాటం
...ఆర్థిక సహాయం కోసం ఎదురు చూపులు
మునుగోడు,30ఏప్రిల్,ప్రభాతవార్త:

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి, గ్రామాలలో త్రాగునీటి సమస్య అంశాలపై అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తాశిల్దార్లు, ఎంపీఓలు, పంచాయితీ సెక్రటరీలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఏంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జూన్ 12 వ తేదిన పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో జూన్ మొదటి వారంలోగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులు నిఘూ పెంచాలని నాణ్యమైన మెటీరియల్ వాడుతూ పనులను పూర్తి చేయాలని మెటీరియల్ కొనుగోలు, లేబర్ ఖర్చులు, తదితర వివరాలకు సంబంధించిన రిజిస్టర్ మైంటైన్ చేయాలని అన్నారు. పూర్తి స్థాయిలో పనులు జరిగిన తరువాత మాత్రమే కాంట్రాక్టర్‌కు డబ్బు అందించాలని మహిళా సమైక్య నాయకులతో డబ్బు విడుదల గురించి తీర్మానం చేసి కాంట్రాక్టర్ కు డబ్బును చెక్కు రూపంలో అందించాలని కాంట్రాక్టర్ ద్వారా సంతకాలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో జరిగే పనులకు ఇసుకను సమకూర్చడానికి సంబంధిత పంచాయితీ రాజ్ అధికారులతో అంచనాలు తీసుకుని కలెక్టర్ కు నివేదిక పంపితే సంబందిత తాసిల్దార్లు కు ఆదేశాలిచ్చి ఇసుకను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రతి మండలాల పరిధిలో కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి ఆ పాఠశాలలను అందంగా తయారు చేసి ఒక మోడల్ పాఠశాలలను అందంగా తయారు చేసి ఒక మోడల్ పాఠశాల ఫోటోను, పనులు పూర్తయిన తర్వాత తీసిన ఫోటోలు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**-గ్రామాలలో త్రాగు నీరు సమస్య తలెత్తకుండా చర్యలు..**

పంచాయితీ సెక్రటరీలు గ్రామాలో తిరుగుతూ త్రాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామాలలో త్రాగునీటి సమస్యను పూర్తి స్థాయిలో నివారించాలని అధికారులను ఆదేశించారు.

**-గ్రామ పంచాయితీల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలి..జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..**

గ్రామాల్లో పారిశుధ్యాన్ని పెంపొందించేందుకు గ్రామ పంచాయితీల్లో నిర్మించిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా ఉన్నాయని వాటిని



వాడుకలోకి తీసుకొచ్చి, ఇంటింటి నుండి సేకరించిన తడి, పొడి చెత్తతో వర్మికంపోస్టు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఇంటింటి నుండి సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డులలో వర్మి కంపోస్టు తయారు చేసి వ్యర్థాల నుండి ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని పంచాయితీ రాజ్ అధికారులను ఆదేశించారు. ఆరుబయట వ్యర్థాలు వేయడం, చెత్తను కాల్చడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆయన సూచించారు. ఆరు బయట వ్యర్థాలు వేస్తే జరిమానా విధించాలని ఆయన హెచ్చరించారు. ఆరుబయట వ్యర్థాలు వేయడం వల్ల దోమలు వ్యాప్తి జరిగి అంటు వ్యాధులు ప్రబలే అవకాశా లున్నాయని, అందువల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురుగునీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి నీటి నిల్వలు లేకుండా చేయడంతో పాటు నీరు నిల్వ ఉండకుండా ఎత్తు పెంచాలని అన్నారు. దోమలు వ్యాప్తి జరుగకుండా ఫాగింగ్ చేయాలని సూచించారు. స్మశాన వాటిలలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలిగించి పరిశుభ్రం చేయాలని, స్మశాన వాటికలో విద్యుత్ సౌకర్యం, నీటి సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వైకుంఠ దామాల్లో చెట్లు నాటాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ లో నాటిన మొక్కలను సంరక్షించాలని, సకాలంలో నీరందించాలని తెలిపారు. డంపింగ్ యార్డులు లేని గ్రామాలలో అంచనాలు తయారు చేసి నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 4 నుండి5 రోజులలో ప్రత్యేక టీం జిల్లాలో పర్యటనకు వస్తున్నారని తెలిపారు. వచ్చే శుక్రవారం, అమ్మ ఆదర్శ పాఠశాలలు, త్రాగు నీరు, డంపింగ్ యార్డు లాంటి అంశాలపై సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని పురోగతి కనిపించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి నారాయణ్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాం కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎపివోలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాల ప్రక్రియ షురూ

*బయ్యారం,మే17,ప్రభాతవార్త*



రాష్ట్రంలో 2024-25విద్యా సంవత్సరానికి గాను జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఇంటర్ బోర్డు అధికారులు షెడ్యూలు విడుదల చేసినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందకాల కోటేష్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 9నుండి ఫస్ట్ ఫెజ్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ నెల 31వరకు దర ఖాస్తులకు చివరితేదిగా పేర్కొన్నారు. తరగతులు జూన్ 1 నుండి ప్రారంభ మవు తాయని జూన్ 30న మొదటి విడత ప్రవేశాల ముగింపు ఉంటుంద న్నారు. కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు మొదటి సంవత్స రానికి ఎంపిసి, బైపిసి, సీఈసి, హెచ్ఈసి గ్రూపులు అందుబాటులో ఉన్నాయని తెలుగు, ఆంగ్లం మాధ్యమంలో విద్యాబోధనతో పాటు ఒక్కొ గ్రూప్‌లో 40సీట్ల లభ్యత ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో చేరితె విద్యార్థులకు పలు ప్రయోజనాలు ఉన్నాయని ఉచిత ప్రవేశం, విద్య, పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనాలు, విశాలమైన క్రీడాప్రాంగాణంతో పాటు లైబ్రరీ సౌకర్యం కలదన్నారు. కళాశాలలకు నేరుగా వచ్చి ప్రవేశాల దరఖాస్తులు సమర్పించవచ్చని లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అర్హత గల విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# స్కూల్ యూనిఫాం దుస్తులు సకాలంలో అందించాలి

**-అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*రఘునాథపల్లి, మే 17 ప్రభాతవార్త :*



సకాలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాం దుస్తులు అందించాలని స్థానికసంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం ఖానా జీపేటను సందర్శించి స్వశక్తి మహిళల స్కూల్ యూనిఫాం కుట్టు శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మొగులప్పతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోచదివే విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న యూనిఫాం దుస్తులు సకాలంలో కుట్టించి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# అకాల వర్షాలు, అన్నదాత ఆగమాగం

*మహబూబాబాద్,మే17,ప్రభాతవార్త*

చేతికందిన పచ్చని పంటను చూసి సంబరపడాల్సి అకాల వడగండ్ల వర్షంతో పంట నాషనం అవుతుంటే దిక్కుతోచని స్థితిలో రైతులు బిక్కు బిక్కుమంటున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభం కావడం, అకాల వర్షాలతో కష్టాలు తప్పడం లేదు. వరి కుప్పల క్రింద నీళ్లు చేరి వరి ధాన్యం బురదలో కూరుకుపోవడంతో తమ కళ్ల ముందే పంట నేలపాలవుతుండటంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులతో వృక్షాలు, విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి. గ్రామాల్లో ఇండ్ల పైకప్పులు ఎగిరిపోతుండటంతో అన్నదాతలు ఆందోళన



వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య పంటలైన మిర్చి, పత్తి, ఈ ఏడు దిగుబడి రాక గిట్టుబాటు ధర లేక తల్లడిల్లుతున్న తరుణంలోనే కాస్తో, కూస్తో వరి ధాన్యం పంట మొక్కజొన్న పంటలపై రైతులు ఆశలు పెంచుకున్నారు. కాగా వరుణుడు కన్నెర్రజేయగా ధాన్యం మొక్కజొన్నలు కల్లాల్లోనే తడుస్తుండటంతో ఆరుకాలం కష్టించి పెట్టుబడులు పెట్టి పండించిన ధాన్యం తమ కళ్ల ముందే తడిచి ముద్దవుతుండటంతో అన్నదాతలు ఆక్రందనలు వెలిబుచ్చుతున్నారు. మెట్టపంటలతో నష్టపోయిన రైతాంగం ఈ అకాల



వడగండ్ల వర్షాలకు మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నామని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవలనే తడిచిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని ప్రకటించిన విషయం విధితమే. తడిచిన ధాన్యాన్ని తరుగు లేకుండా గిట్టుబాటు ధర కల్పించాలని వరి చేళ్లలో నష్టపోయిన వరిపంటకు మొక్కజొన్న పంటకు పంట నష్టపరిహారం చెల్లించాలని రైతులు రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని కోరుతున్నారు.





# అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యం

*నడికూడ,ప్రభాతవార్త:*



అకాల వర్షాలకు కల్లాలో,రోడ్ల మీద ఆరబోసిన వరి ధాన్యం,మక్కలు తడిసిపోతున్నాయి.నడికూడ మండల పరిదిలో గతేడాది కంటే ఈ సారి వరి పంటలు తక్కువగా వేసినా నీళ్ల లేక చాలా వరకు పంటలు ఎండిపోయినట్లుగా రైతులు చెబుతున్నారు.మండల పరిదిలో ఇప్పటి వరకు దాదాపుగా వరి ధాన్యం సొగానికి పైగా కోతలు అయి కొనుగోళ్లు జరగగా ఇంకా కొంత మంది రైతుల ధాన్యం కల్లాల్లో .పంట పండిన తర్వాత వడ్లు అమ్ముకునే చివరి దశలో ఈ అకాల వర్షం కురియడం రైతులు ఆగమాగం అవుతున్నారు.ఇప్పటికే పంటలు పండక సరైన దిగుబడి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.దీనికి తోడు ఈ అకాల వర్షం రైతులను మరింత కుంగదీస్తుంది.

# మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయన మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, మండల విద్యా అధికారులు, ఏపీఎంలు, మెప్మా అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, అర్బన్, గ్రామీణ ప్రాంతాలలో త్రాగు నీటి పనుల పురోభివృద్ధిపై సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, పెయింటింగ్, బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డు, మేజర్ మైనర్ మరమ్మత్తులకు చేపట్టవలసిన పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. పాఠశాలల్లో పనులు చేపట్టకముందు, చేపట్టిన తర్వాత ఫోటోలను తీయాలని తెలిపారు. పురోగతిలో వున్న పనులను వెంటనే పూర్తి చేయాలని, ప్రారంభం కాని పనులను వెంటనే చేపట్టాలని, పనులకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని, పూర్తయి పనుల రిపోర్టులు సమర్పించి నిధులు పొందాలని, పనులలో వెనుకబడిన మండలాలు సకాలంలో లక్ష్యాలు సాధించేలా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. ఎంపీడీఓలు, ఎంఈఓలు, ఏపీఎంలు, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో గ్రామ స్థాయి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల తోడ్పాటుతో పనులు పూర్తి చేయాలని, పాఠశాలల్లో అన్ని వసతులతో రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు స్వాగతం పలుకాలని సూచించారు. విద్యార్థులకు డ్రెస్సుల కుట్టు పనులు స్వయం సహాయ సంఘాలకు అప్పగించాలని, ఏ సంఘంలోనైనా కెపాసిటికీ తగిన పనులు చేయలేకపోతే ఇతర సంఘాలకు అప్పగించాలని, సకాలంలో డ్రెస్సులు కుట్టేలా క్షేత్రస్థాయిలో ఏపీఎంలు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేలా కార్యాచరణ ఉండాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామ స్థాయి, అర్బన్ స్థాయిలో రోజువారి పర్యవేక్షణ ఉండాలని, పైపుల లీకేజీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, త్రాగునీటి వనరులను శుభ్రం చేయించడంతో పాటు ప్రతి నెలా 1, 11, 21 తేదీలలో ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని, త్రాగునీటి అవసరాలకు ఎస్‌డిఎఫ్ నిధులు, డిపార్టుమెంట్ నిధులు, గ్రామపంచాయతీ నిధులను వినియోగించాలని, సమస్యలు తలెత్తకుండా, అవసరమైన చోట త్రాగునీటి ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని, ట్యాంకర్లను, ప్రైవేటు బోర్లను వినియోగించాలని, ప్రజలకు త్రాగునీరు అందించడమే మొదటి ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్, జిల్లా విద్యా శాక అధికారి కే.నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద తదితరులు పాల్గొన్నారు.



# మంచి ఆహార అలా వాట్లతో బీపీని నిరోధించవచ్చు

## జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ పాపారావు



**భువనగిరి ప్రభాతవార్త:** మంచి ఆహార అలవాట్లతో బీపీని నిరోధించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాపారావు అన్నారు. శుక్రవారం ఆయన ప్రపంచ రక్తపోటు దినోత్సవ సందర్భంగా సీహెచ్‌సీ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. బీపీతో గుండెపోటు మరణాలు పెరుగుతున్నాయని, భారత్‌లో ఏటా అధిక రక్త ప్రసరణ వల్ల వచ్చే గుండెపోటు పక్షవాతంతో 16 లక్షల మంది చనిపోతున్నారని, ప్రపంచంలో సంభవించే మరణాలకకు మొదటి ప్రధాన కారణము బీపీ ఎక్కువగా ఉండటమే ప్రధాన కారణమన్నారు. సాధారణ బీపీ 120/80 ఉండాలని, ఇప్పుడున్న ఆహారపు అలవాట్లు వల్ల బిపి రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, 2025 నాటికి దేశంలో బీపీ రోగుల సంఖ్యను 25శాతం తగ్గించాలని డబ్ల్యూహెచ్ఓ నిర్ణయించిందని, మంచి ఆహారపు అలవాట్లు వల్ల మంచి ఆరోగ్యపు అలవాట్ల వల్ల బీపీని సులభంగా తగ్గించవచ్చని తెలియజేశారు. పొగతాగడం, మద్యం సేవించడం, మానుకోవాలని, మాంసము, ఉప్పును, మసాలాలు, బేకరీ ఫుడ్ తగ్గించుకోవాలని, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని, ప్రతిరోజు యోగా, వ్యాయమము, వాకింగ్, సైక్లింగ్, లాఫింగ్ తెరపి, పిల్లలతో గడపడము, ఆటలాడడము మనసుకు ఆహ్లాదరకంగా ఉండే ప్రదేశాలను సందర్శించడము, రోజుకు 8 గంటలు నిద్రపోవడము, టీవీ, సెల్ ఫోన్లు వాడకం తగ్గించడం ఏదైనా విషయాలను పదేపదే గుర్తు చేసుకోకపోవడం, పోట్లాడకపోవడము, ఎవరితోనైనా నవ్వుతూ మాట్లాడడం, ఏదైనా పనిని నిర్ణయించుకున్నప్పుడు సమయాన్ని సరిగా పాటించడం అనుకున్న సమయంలో ఆ పనిని పూర్తి చేయడానికి ప్రణాళికను ఏర్పాటు చేసుకోవడం, అనుకన్న సమయం కన్నా ముందే ఆ స్థలానికి చేరుకోవడం, ఇంటి వాతావరణం ఆహ్లాదకరంగా మార్చుకోవడం చేయాలన్నారు. బీపీ రోగుల సంఖ్యను తగ్గించడానికి ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటింటికి వచ్చి బీపీని చెక్ చేస్తున్నారని, 18 సంవత్సరాలు నిండినపై వారందరూ తప్పకుండా బీపీని చెక్ చేసుకుని డాక్టర్ సలహాలు పాటించి మందులు వాడినట్లయితే గుండెపోటుతో వచ్చే మరణాలను కొంతతవరకైనా తగ్గించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ యశోద, డాక్టర్ శిల్పి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ కాటంరాజు, మధుసూదన్, చంద్రశేఖర్, సిహెచ్ఓ నాగేష్, శ్రీనివాస్ రెడ్డి, జి.ఇస్తారి, సత్యనారాయణ, అశోక్, శశికళ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో కాషాయ జెండా ఎగరవేస్తాం

## బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



**భువనగిరి ప్రభాతవార్త:** వచ్చే నెల 4న వెలవడనున్న పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ జెండా భువనగిరిలో ఎగరబోతుందని బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన భువనగిరి పట్టణ కేంద్రంలో ఎంఎన్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని, అదే స్ఫూర్తితో ఈనెల 27వ తేదీన జరిగే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత వహించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ.. జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేశారని, కార్యకర్తలకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నటువంటి బీజేపీ అభ్యర్థి గుజ్జ ప్రేమేందర్ రెడ్డి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల పొలిటికల్ కోఆర్డినేటర్ తాడూరు శ్రీనివాస్, కో కోఆర్డినేటర్ సుదర్శన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనంజయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీఎన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ పరీక్షలు ప్రారంభం




నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో వివిధ సెమిస్టర్లలో చదువుతున్న విద్యార్థుల పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభ మయ్యాయి. వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని పరీక్షా కేంద్రాల్లో తగు ఏర్పాట్లు చేయాలని ఆయా కళాశాలల సూపరింటెండెంట్లకు సూచనలు చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు. పరక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించి పలితాలను కూడా త్వరలో విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. వివిధ పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. కాగా హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట కేంద్రాలను డా॥లక్ష్మీప్రభ, సంధ్యారాణిలు సందర్శించారు. శుక్రవారం నిర్వహించిన పరీక్షలో 4వ సెమిస్టర్‌లో మొత్తం 8954 విద్యార్థులకు గాను 8314 మంది హాజరవగా 640 మంది గైర్హాజరయ్యారు. 1వ సెమిస్టర్‌లో 945 మంది విద్యార్థులకు గాను 832 మంది హాజరవగా 103 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.

# ప్రేమేందర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - బాబయ్య

**నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి తప్పక గెలుస్తారని, ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర నాయకులు షాద్నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అందె బాబయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన నకిరేకల్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రానున్న ఎన్నికల్లో పని చేసే విధానాన్ని నాయకులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోదీ నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులు బిజెపి గెలుపుకు సహకరిస్తాయని, ఎక్కడ ఆకూడా తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారికి అవకాశం ఇవ్వకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, నియోజకవర్గ కన్వీనర్ మైలా నరసింహ, మండల అధ్యక్షుడు కొరివి శంకర్, పొట్లపల్లి నరసింహ, కూరెళ్ళ శ్రీను, పబ్బు వెంకన్న, యానాల శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ గోపి , జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, మేడబోయిన శ్రీనివాస్ రెడ్డి, రామలింగం, పనస ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యంతో పొంచి ఉన్న ప్రమాదం









**కోదాడ టౌన్,ప్రభాతవార్త:** అధికారం నిర్లక్ష్యంతో పాదచారులకు ప్రమాదం పొంచి ఉన్న సంఘటన కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది. కోదాడ పట్టణంలో ప్రధాన రహదారి మధ్య ఏర్పాటు చేసిన డివైడర్ల వద్ద అనధికారికంగా ఏర్పాటు చోటు చేసుకుంటున్నాయి. పాదచారులకు ప్రమాదం పొంచి ఉంది. ఈ నిర్మాణాల వద్ద ఎలాంటి సూచికలు కానీ, నిబంధనల మేరకు ఏర్పాటు చేయవలసిన వైట్ లైన్స్‌ను ఏర్పాటు చేయకపోవడంతో స్వల్ప ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. డివైడెర్ల ఏర్పాటు సమయంలో ఎలాంటి పాసింగ్ ఇవ్వనప్పటికీ ప్రస్తుతం అనధికారికంగా ఏడు ప్రాంతాలలో పాసింగ్ ఇవ్వడంతో ఈ ప్రమాదం పొంచి ఉంది. నిబంధనల మేరకు డివైడర్ యొక్క యు టర్నింగ్‌ల వద్ద వైట్ లైన్స్‌ను ఏర్పాటు చేసి తగిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయవలసిన బాధ్యత సంబంధిత శాఖలకు ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులు సమన్వయ లోపం కారణంగా ఎలాంటి సూచికలు గాని, వైట్ లైన్స్ గాని ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రమాదం పరిస్థితి నెలకొంది. జాతీయ రహదారి నుండి ఆర్ అండ్ బి శాఖకు జరిగిన ఈ రహదారిపై సంబంధిత అధికారులు తమ బాధ్యత కాదని డివైడర్ నిర్మాణాన్ని మున్సిపల్ చేపట్టినందున తమకు సంబంధం లేదని వారి పేర్కొంటున్నారు. నిర్మాణ సమయంలో సూచికలు వైట్ లైన్ ఏర్పాట్లను చేసే బాధ్యత సంబంధిత గుత్తేదారులకు ఉన్నందున తమకు సంబంధం లేదని ఆర్ అండ్ బి అధికారులు పేర్కొంటున్నారు. కోదాడ పట్టణంలో సుమారు పదిహేను కిలోమీటర్ల మేరకు చేపట్టిన డివైడర్ల విషయంలో ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న మున్సిపల్ అధికారులు ఆర్ అండ్ బి అధికారుల సమన్వయ లోపంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తగిన నిధులు లేనందున తమ ఆధీనంలోని బి రోడ్లలో ఎలాంటి సూచికలను ఏర్పాటు చేయలేకపోతున్నామని కోదాడ ఆర్ అండ్ బి అధికారులు పేర్కొంటున్నారు. నిర్మాణ సమయంలో ఎలాంటి పాసింగ్లు లేనప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఇటీవల పాసింగ్లను ఏర్పాటు చేయడం జరిగింది. డివైడర్ లా నిర్మాణ సమయంలో రద్దీ గల ప్రాంతంలో పాసింగ్ ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత వాసులు ఆందోళన చేసిన అధికారులు సంబంధిత వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అత్యంత రద్దీగల ప్రాంతంలో వ్యాపారుల ప్రయోజనాల కోసం ఈ డివైడర్ల నుండి పాసింగులు ఏర్పాటు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో పలువురు ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను నడుపుతుండడంతో ప్రమాదాలు చోటు చేసుకునే పరిస్థితి నెలకొంది. నిబంధన మేరకు యూటర్న్‌ల వద్ద ఏర్పాటు చేయవలసిన సూచిక బోర్డులను వైట్ లైన్లను నేటికీ ఏర్పాటు చేయకపోవడంతో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులు సమన్వయంతో ప్రధాన రహదారిపై అవసరమైన చోట సూచిక బోర్డులతో పాటు వైట్ లైన్స్ ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదాలు నివారించే అవకాశాలు ఉన్నాయి.

# గంట పని చేస్తే మరో గంట పని చేయదు

**ప్లాంట్‌లో ఫిల్టర్లు సామాగ్రి మరమ్మత్తు చేయించిన గ్రామ ప్రత్యేక అధికారి**

**స్కీం బోర్ వాటర్ అందక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**

**గ్రామంలో శుద్ధ జలాల అందక బయట గ్రామాలకు పరుగు పెడుతున్న ప్రజలు**

**నీటి శుద్ధి కరణ పట్టించుకోని అధికారులు**



**పెన్‌పహాడ్,17మే,ప్రభాతవార్త:** మండలంలోని లింగాల గ్రామంలో గత పది సంవత్సరాల క్రితం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆనాటి శాసన సభ్యులు , మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రం నేడు అబాసు పాలవుతుందని చెప్పాలి.బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నీటి శుద్ధి కేంద్రం నిర్వహణ సక్రమంగా చేపట్టిన ఆనాటి సర్పంచులు గ్రామంలో ఒక వికలాంగుడి కుటుంబానికి అందించి సంవత్సరానికి 30 వేల చొప్పున గ్రామ పంచాయతీకి చెల్లించే విదంగా తీర్మానం చేసి ప్రతి 20 లీటర్ల క్యానుకు 3 రూపాయల చొప్పున వసూలు చేసుకునే విదంగా ఈ ప్లాంట్‌ను నడిపించారు. మద్యలో మరో వ్యక్తి ప్లాంట్ నిర్వహణ చేపట్టినప్పటికీ ఒక సంవత్సరం మాత్రమే కొనసాగించి ,తిరిగి మరల ఆ వికలాంగుడి కుటుంబానికే నిర్వహణ అప్పజెప్పారు.గత 3 నెలల క్రితం సర్పంచుల పాలన ముగిసిపోవడంతో పాటు గత ఆరు నెలలుగా గ్రామ ప్రజలకు ఉచితంగా నీటి శుద్ధి జలాలను గత సర్పంచ్ ఉచితంగా అందించారు.సర్పంచుల పాలన ముగిసి ప్లాంట్‌లోని ఫిల్టర్లు సామాగ్రి మరమ్మత్తులకు గురికావడంతో ఈ ప్లాంట్ మూతపడింది. గ్రామస్తులు ప్రత్యేక అధికారులను ప్లాంట్ నిర్వహణ చేయాలని కోరగా, గ్రామ ప్రత్యేక అధికారి (కార్యదర్శి) గ్రామస్తుల దాహార్తి తీర్చేందుకు రూ.58 వేలు ఖర్చు పెట్టి ప్లాంట్ మరమ్మత్తు చేయించగా, నిర్వహణకు ఎవరూ ముందుకు రాకపోవడంతో గ్రామ పంచాయతీ సిబ్బందిని ఒకరిని నియమించి గ్రామస్తులకు ప్లాంట్ ద్వారా ఉచితంగా శుద్ధ జలాలను అందిస్తున్నప్పటికీ ఈ ప్లాంట్‌కు ఏర్పాటు చేసిన స్కీం బోరులో నీరు అడుగంటి పోవడంతో ఒక గంట నీరు సరఫరా అయితే మరో గంట సరఫరా కాకపోవడంతో తాగు నీరు లేక గ్రామస్తులు తమ క్యాన్‌లను క్యూలో పెట్టి గంటలకొలది అక్కడే ఉండవలసి వస్తోంది. అంతేకాకుండా సిబ్బంది అందుబాటులో లేనప్పుడు ప్లాంట్ దగ్గరికి వచ్చినవారు ఎవరుపడితే వారే ప్లాంట్‌నుఆన్ చేసి ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా శుద్ధ జలాలు అందరికీ సరిపోను అందకపోవడంతో గ్రామంలోని ప్రజలు పక్క గ్రామాలో ఉన్న నీటిశుద్ధి కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు.అదికాకుండా మిషన్ భగీరథ సరఫరా నీటిని ఈ ప్లాంట్‌కి రావడం కోసం ఏర్పాటు చేసినా ఆ నీరు కూడా సరిగా రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఇంతా జరుగుతున్నా ప్లాంట్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్నా గ్రామ ప్రత్యేక అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం.దీంతోపాటు కొందరు అధికార పార్టీ నాయకులు వారి ఇష్టానుసారం వ్యవహరిస్తూ ప్రత్యేక అధికారులను బెదిరిస్తూ ఈ నీటి శుద్ధి కేంద్రం సక్రమంగా నడవకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సమాచారం.ఎది ఏమైనప్పటికీ ఈ నీటి కేంద్రాన్ని ,దీనికి సరఫరా అవుతున్న స్కీం బోరును సరిపడా నీరు అందేలా చర్యలు చేపట్టాలని, నీటి శుద్ధి కేంద్రం ద్వారా నిరంతరాయంగా త్రాగు నీరు అందించేందుకు సంబందిత అధికారులు కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# యువకుడి వేధింపులు.. మైనర్ బాలిక ఆత్మహత్య





**మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త :** ప్రేమ పేరుతో యువకుడి వేధింపులు తాళలే ఓ మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు, రూరల్ ఎస్ఐనరేష్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఉట్లపల్లి గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలిక నల్లగొండలోని శ్రీ హవీష్ పారామెడికల్ కళాశాలలో నర్సింగ్ కోర్సు చేస్తుంది. తక్కెళ్లపాడ్ గ్రామానికి చెందిన యువకుడు కొంతకాలంగా ప్రేమ పేరుతో సదరు బాలికను వేధింపులకు గురి చేశాడు. కాగా శుక్రవారం బాలిక తల్లి కూలీ పనులకు వెళ్లింది. ఇంటికి వెళ్లిన నిందితుడు సెల్‌ఫోన్ గుంజుకొని బాలికలపై దాడి చేయడంతో మనస్థాపానికి గురైన బాలిక ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. గమనించిన బంధువులు ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకునిందితునిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, ఫోక్స్ సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.ఘటనను మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు పర్యవేక్షణ చేశారు. నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలి: మాలమహానాడు నాయకుల డిమాండ్మైనర్ దళిత బాలికపై ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడి అమె మృతికి కారణమైన నిందితున్ని కఠినంగా శిక్షించాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి డిమాండ్ చేశారు. శుక్రవారం బాలికల మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలో సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకుఅండగా ఉంటామని నినదించారు. అయన వెంట బెజ్జం సాయి, మాడ్గుల శ్రీనివాస్, బొప్పని నగేష్, రాజేష్‌కుమార్, అయోధ్యలున్నారు.

## 24న హుండీల లెక్కింపు

**నార్కట్‌పల్లి, మే 17 ప్రభాతవార్త**

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను ఈ నెల 24 న స్వామి వారి మహామండపంలో లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.




# డెంగ్యూ జ్వరంపై ప్రజలకు అవగాహన

పెన్‌పహాడ్,17మే,(ప్రభాతవార్త):

మండలంలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో డెంగ్యూ ఫీవర్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిబారిన పడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , వర్షాకాలం సమీపిస్తున్నందున నీటి నిల్వ ఉండే ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ఆ నీటిని తొలగించాలని అన్నారు.పాత పాత్రలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని డెంగ్యూ సంబంధించిన లక్షణాలు కనిపించిన వెంటనే పల్లె దవాఖానాలో కానీ, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కానీ విచ్చేసి డాక్టర్లను సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్య సేవలు పొందాలని తెలిపారు.ఈ వ్యాధి ఎక్కువగా దోమల ద్వారా వ్యాపిస్తుందని,దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. దీంతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని, ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య



సేవలు అందించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఈవోలు చంద్రశేఖర్‌రాజు, శ్రీనివాస్,హెల్త్ సూపర్వైజర్లు, స్టాఫ్ నర్సులు, ఆశాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సంఘం సభ్యత్వం పేరుతో వసూళ్లు చేసిన వారిపై చర్య తీసుకోవాలి

### జిల్లా మత్స్యశాఖ అధికారికి వినతిపత్రం అందించిన మత్స్య సహకార సంఘం సభ్యులు

హుజూర్‌నగర్‌టౌన్ మే 17 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మత్స్యశాఖ సహకార సంఘం సొసైటీలో సభ్యత్వం పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై చర్య తీసుకోవాలని శు క్రవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మత్స్య సహకార సంఘం సభ్యులు జిల్లా మత్స్యశాఖ అధికారి ఠాకూర్ రూపేందర్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యసహకార కమిటి సభ్యులు మాట్లాడుతూ సంఘంలో అర్హులైన వారికి నూతన సభ్యత్వం కోసం ఒక్కొక్కరి నుంచి రూ.2 వేలకుపైగా సొసైటి బాధ్యు లుగా పేర్కొంటున్న కొంత మంది వసూలు చేశారని ఆరోపించారు. దీనికి సంబంధించి ఎవరికి సభ్యత్వం రశీదులు సైతం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా సంఘం నడుపుతున్న కొంత మంది అవినీతి వల్ల చనిపోయిన మత్స్య కార్మికులకు రావలసిన ఇన్సూరెన్స్, ప్రభుత్వ సహాయం అందక కుటుంబాలు



వీధినపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం పేరుతో డబ్బులు వసూలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని సభ్యత్వం పేరుతో వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇప్పి ంచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్య క్రమంలో మత్స్య కార్మిక సంఘం సీనియర్ నాయకులు ములకలపల్లి సీతయ్య, 6వ వార్డ్ కౌన్సిలర్ ములకలపల్లి రాంగోపి, నాయకులు పి.వెంకటేశ్వర్లు, కంటు నాగరాజు తదితరులున్నారు.

## నిరుద్యోగ యువతను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### పట్టభద్రులు బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి బుద్ధి చెప్పాలి

హుజూర్‌నగర్‌టౌన్ మే 17 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత ప్రకటనలతో మోసం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇంఛార్జ్ ఒంటెద్దునర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమన్వయ సమావేశం పద్మశాలీ భవన్‌లో నిర్వహించి మా ట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని పేర్కొని అమలు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో వేసిన నోటిఫికేషన్ల ఉద్యోగాలకు హైదరాబాద్ ఎల్‌బి.స్టేడియంలో గొప్పల కోసం నియామకపత్రాలు అందించి తమ ఘనకార్యంగా ప్రకటించుకోవడం వారికే చెల్లిందన్నారు. అబద్దాలు అందంగా చెప్పడం సిఎం రేవంత్‌రెడ్డికే సాధ్యమన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎటువంటి ఉద్యోగ నియామకం జరగని విషయం నిరుద్యో గులు, యువత గమనించాలని ఈ విషయంలో ఆ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పేందుకు పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపిం చాలన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, బిఆర్ఎస్ పాలనను పోలు ్చకొని ప్రజలు బాధ పడుతు న్నారని రాబోయే ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు నిరుద్యోగులదే కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసిలు కొప్పుల సైదిరెడ్డి, జగన్‌నాయక్, మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, దొండపాటి అప్పిరెడ్డి, బెల్లంకొండ అమర్, ఇరుగు పిచ ్చయ్య మాదిగ, నగేష్ రాథోడ్, కెఎల్‌ఎన్.రెడ్డి, వేములూరి రంగాచారి, కడియం వెంకటరెడ్డి, చెవుల కవిత, పచ్చిపాల ఉపేందర్, ములకలపల్లి రాంబాబు, వెంకటేశ్వర్లు, గంధమల్ల జయబాబు, అలీ, మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ మే 17 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం చేశారు. గోపూజకుసహకరించిన కేసరి దేవేందరాచారి, కుక్కల గోపయ్య, మీసాల మట్టయ్య, యరగాని గోపయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి వెంకటచలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు,



ముడుంబై మనోహరాచార్యులు, ఎరగాని గోపాలం, సైదు లు, పుష్పావతి, ఆలయ సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సహస్రనామ కుంకుమ అర్చనలు, పారాయణములు

మేళ్లచెరువు మే 17 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో అమ్మవారి సన్నిధిన, శ్రీ గోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వా మి ఆలయంలో, శ్రీమహాలక్ష్మీదేవి అమ్మవారికి, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఇష్టకామేశ్వరి అమ్మవారికి, పార్వతీదేవి శు క్రవారం సందర్భంగా అవ మ్మవారికి సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారాయ ణమ ులు, అభిషేకములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భాను కిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ,శివ ధనుంజయశర్మ, నరగిరినాధుని రంగభట్టరా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్ యులు, చెట్లూరి వాసుదే వాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన

పెన్‌పహాడ్,17మే,(ప్రభాతవార్త):



మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో శుక్రవారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల 331వ ఆరాధన (సమాధి ఘటంరోజు) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బుర్రకథ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పోడిశెట్టి సైదులు, తాదూరి శ్రీనయన, సాలం కృష్ణయ్య, తాదూరి వెంకన్న,యడ్ల ప్రేమేందర్, చేరాల భాస్కరాచారి, చెవ్వగాని అంజయ్య,గ్రామ విశ్వకర్మలు ,బుర్రకథ కళాకారులు ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలి

నూతనకల్,17మే,(ప్రభాతవార్త):



ఈ నెల 27న జరుగనున్న నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపుకై తిరుమ లగిరిలో రేపు నిర్వహించబోయే ముఖ్య కార్యకర్తల సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపు కొరకై దిశా నిర్దేశం చేయడానికి తిరుమలగిరిలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయనైనదని, కార్యకర్తలు అందరూ హాజరై ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సాయిల్ గౌడ్, తిరుమల రావు, నాయకులు సురేందర్ నాయక్, నర్సింగ్ నాయక్, విద్యాసాగర్, మహేశ్వరం మల్లిఖార్జున్, బిక్కి బుచ్చయ్య గౌడ్, విజయ్ కుమార్, రజిత లింగరాజు, కనకటి మహేష్, రేను వెంకటేశ్వర్లు, అనిల్, పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడీఏ వెంకటేశ్వరరావు

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని ఫర్టిలైజర్ షాపులను ఆలేరు ఏడీఏ బి.వెంకటేశ్వర్ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ.. కొన్ని డీలర్ షాపులలో విత్తనాలు అందుబాటులోకి వస్తాయని, అదేవిధంగా రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని సూచించారు. లైసెన్సు ఉన్న డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, పంట కోతలు పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు. తక్కువ ఖరీదు ఉన్న లూజ్ విత్తనాలను కొనవద్దని, అంతేకాకుండా విత్తనాల సంచి వెనకాల డేట్ ఆఫ్ ప్యాకింగ్, వాలిడిటీ డేట్స్ కూడా రైతులు సరిచూసుకోవాలని చెప్పారు. అదేవిధంగా రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలు పిఏస్ఎస్ గుండాలలోకి మరో రెండు రోజులలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైతులు తమ భూసారం పెంచుకోవడానికి పచ్చి రొట్టె ఎరువులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. దీనివలన నేలకు నీటిని పోషకాలను నిలుపుకున్న శక్తి పెరుగుతుందని, నేల గుల్లబారి గాలి ప్రసారం



పెరగడంతో పాటు మురుగునీటి వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు. జీలుగు విత్తనాలు 30 కేజీల బ్యాగు రూ.2790 ఉండగా సబ్సిడీ రూ.1674 పోగా మిగిలిన రూ.1116లకి లభిస్తుందన్నారు.. ఇది రెండున్నర ఎకరాలకు సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షంతో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలకు ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని అన్నారు. వాతావరణ శాఖ వర్షాభావము ఉందని తెలిపిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనుగోలు వేగవంతం చేయకుండా నిర్లక్ష్యం చేసినట్లు తెలిపారు. వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, గిద్దె కరుణాకర్, మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం



యాదయ్య, మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని సత్తయ్య, గోనే జహంగీర్, రాసాల ఎల్లేష్ యాదవ్, నాయకులు భూక్య రవీందర్ నాయక్, భాస్కర్ నాయక్, మేకల బాలకృష్ణ, గుండా భాస్కర్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుల్లూరు ఉపేందర్ గుప్తాచే హనుమాన్ భక్తులకు అన్నప్రసాద బిక్షా కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రానికి చెందిన శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ ఛైర్మన్ పుల్లూరు నాగభూషణం చిన్న కుమారుడు, ఎస్వి బిల్డర్స్, డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ గుప్తా శనివారం రాజాపేటలో హనుమాన్ మాలధారణ దీక్ష భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టనున్నారు. శుక్రవారం శ్రీ రామకృష్ణ సాయి మందరిం ఆలయ ట్రస్టు సభ్యులు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు వివరాలు తెలిపారు. ఆయలంలో హనుమాన్ దీక్ష మాలధారణ భక్తులచే



మొదటగా శ్రీ స్వామివారికి పూజా కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు అనంతరం ఉపేందర్ సహకారంతో అన్నప్రసాద బిక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ పేరుతో గ్రామంలో మృతి చెందిన కుటుంబాల బంధువులకు సభ్యులకు భోజనం వసతి కల్పిస్తూ వస్తున్న ఉపేందర్ గుప్తా హనుమాన్ భక్తులకు బిక్షా కార్యక్రమం చేపట్టడం సంతోషకరమైన విషయమని పలువురు ఆయనను అభినందించారు. హైదరాబాదులో పలు ఆస్పత్రుల వద్ద నిత్యం అల్పాహారం భోజన వసతి ఉపేందర్ సేవలు ఆదర్శమన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన గుడ్డేటి ఎలెందర్ కుమారుడు గుడ్డేటి దీక్షిత్(6) ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యేల్లంల సంజీవరెడ్డి పరామిర్శంచి ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.5వేలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి నా వంతు సహాయంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఏల్లావెలాల అండగా ఉంటుందని తెలిపారు. ఆ కుటుంబానికి ఆరు గ్యారెంటీలను అందే విధంగా చూసుకుంటామని వారికి



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొప్పుల ఉపేందర్ రెడ్డి, చాడ శశిధర్ రెడ్డి, బొడిగే భిక్షపతి, పంజల పెంటయ్య, ఏకు సంతోష్ రెడ్డి, కొప్పుల మల్లారెడ్డి, నర్సి రెడ్డి, భిక్షపతి, పంగ్గారెక్క చిరంజీవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 266వ ర్యాంకుతో ఉచిత పీజీ సీటు పొందిన ధర్మ సౌమ్య

## చదువుల తల్లికి అందరి ప్రశంసలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన ధర్మ సౌమ్య పీజీలో 266 ర్యాంక్ సాధించి ఉచిత సీటును దక్కించుకుంది. నమిల గ్రామానికి చెందిన మాజీ పట్వారి ధర్మ గోపాల్ రెడ్డి సుకన్యల కూతురు అయిన ధర్మ సౌమ్య ఎంబిబిఎస్‌లో అత్యుత్తమైన ర్యాంకు సాధించి రిమ్స్‌లో ఉచిత సీటును సంపాదించుకొని ఉత్తమ మార్కులతో ఎంబీబీఎస్ 222 ర్యాంక్ సాధించి ఉత్తీర్ణురాలయింది. పీజీ ప్రవేశ పరీక్షలో 266వ ర్యాంకు సాధించి కాకతీయ మెడికల్ కాలేజీలో ఉచితంగా సీటును దక్కించుకుంది. ఓసీ సామాజిక వర్గానికి చెందినప్పటికీ, గ్రామీణ ప్రాంతానికి చెంది రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సౌమ్యకు ప్రభుత్వ సీటు వరించింది. సరస్వతి కటాక్షం ఉన్న చదువుల తల్లి సౌమ్యను పలువురు అభినందించి ప్రశంసిస్తున్నారు. పీజీలో గైనకాలజిస్ట్ కోర్సును చదువుతున్నట్లు, పేదల గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తన సేవలను అందించనున్నట్లు సౌమ్య తెలిపారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

# కోరం లేక వాయిదా

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మండల సర్వసభ సమావేశం కోరం లేక శుక్రవారం వాయిదా పడింది. ప్రజా ప్రతినిధులు సమావేశంకు హాజరు కాకపోవడంతో ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి తీర్మానం చేయకూడదని నిబంధన ప్రకారం వాయిదా వేశామని ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీవో సలీం, పంచాయతీ రాజ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ మృతి

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరులోని ఎక్సైజ్, ప్రొహిబిషన్ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పి.ఉప్పలయ్య(49) అనారోగ్యంతో మృతి చెందాడు. కొంత కాలం క్రితం కామెర్ల వ్యాధికి గురయ్యాడు. ఈ వ్యాధి తీవ్రత పెరగడంతో ఎనిమిది నెలల క్రితం విధులకు సెలవుపెట్టి చికిత్స పొందుతున్నాడు. వ్యాధి మరింతగా ముదరడంతో హైదరాబాదులోని గచ్చి బౌలి ఏఐజీ ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఇతని స్వగ్రామమైన ఆత్మకూరు(ఎం) మండలం రహీంఖాన్పేటలో శుక్రవారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. ఇతనికి భార్య, కూతురు ఉన్నారు. ఆలేరు ఎక్సైజ్ శాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది నివాళ్ళులర్పించారు.



## కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

ఆలేరు ప్రభాతవార్త:

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతారని మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి. బాబా అన్నారు. శుక్రవారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో మైనార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.



## మృతుని కుటుంబానికి బియ్యం సాయం చేసిన రేగు సిద్ధులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల బొల్లం రామయ్య మరణించగా ఆ కుటుంబానికి శుక్రవారం రేగు సిద్ధులు 50 కిలోల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల కృష్ణ, చింతల కోటయ్య, దాసు, గుర్రం శ్రవణ్, గజ్జల రాజు, సిరి పంగ మహేష్, లక్ష్మి నారాయణ, నాగరాజు, పోచయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగు సిద్ధులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. గ్రామ పెద్దలు అభినందించారు.



# రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### ఎంపి లింగయ్యయాదవ్

### ఈనెల 21న పట్టభద్రులతో సమీక్షా సమావేశం

*మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త*

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగ ుతున్న ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రె డ్డినిగెలిపించాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ కోరారు. శుక్రవారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుతో కలిసి మాట్లాడుతూ ఈనెల 21న పట్టణంలోని టిఎన్ఆర్‌గార్డెన్స్ లోపట్టభద్రులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిలుహాజరుకానున్నట్లు తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, మద్దతు ధర, రైతు భీమా, రుణమాఫీ చేసి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేన్నారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలన హామీలు అమలుకు నోచుకోక అస్తవ



ృస్తంగామారిందన్నారు. తెలంగాణ యువత బంగారు భవిష్యత్‌కు బిఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రచారపత్రాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి, జిల్లా రైతుబంధుసమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, నాయకులు మోసిన్‌అలీ, చిట్టిబాబునాయక్, బాబయ్య, కరుణాకర్‌రెడ్డి, దుండిగాల అంజయ్య, వినోద్‌నాయక్,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

# ఈ నెల 23న ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

*త్రిపురారం,17మే,ప్రభాతవార్త:*

2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్‌లో ప్రవేశం పొందగోరే అర్హులైన ఎస్సీ, ఎస్టీ,బిసి,ఓసి విద్యార్థులు ఈ నెల 23న స్థానిక కళాశాలలో జరిగే స్పాట్ అడ్మిషన్‌కు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ మిర్యాలగూడ మండలం అవంతిపురంలో గల గిరిజన సంక్షేమ పాఠశాల, కళాశాలలో గిరిజన సంక్షేమ గురకుల పాఠశాల, ఇతర ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎంపిసి, బైపిసి, ఎంఈసి,సిఈసి,ఎచ్ఈసి గ్రూపులలో గల ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు పదవ తరగతిలో సాధించిన జిపిఏ ప్రాతిపదికన స్పాట్ అడ్మిషన్‌ల కొరకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తమ అన్ని ఒరిజినల్ దృవపత్రాలతోపాటు 2సెట్ల జీరాక్స్‌లు, 4 పాస్‌పోర్ట్ ఫోటోలతో ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు. అదేవిదంగా ఈ నెల 25న బాలికలకు కూడా స్పాట్ అడ్మిషన్ల కొరకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

# బ్యాడ్మింటన్ ఛాంపియన్‌గా శశాంక్

*మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త*



ఇటీవల గోవాలో జరిగిన యోనెక్స్ సన్‌రైజ్ అల్ ఇండియా సబ్-జూనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో అండర్-15 విభాగంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన వనమాల శశాంక్ అల్ ఇండియా ఛాంపియన్‌గా నిలిచినట్లుకోచ్ రామకృష్ణ తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభచాటిన శశాంక్‌ను మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్‌సభ్యులుగా ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# విత్తన దుకాణాలు తనిఖీ

### ఏఈఓ సుబ్బారి సుజాత

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని కాటపల్లి, ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో వానాకాలం సీజన్ గాను విత్తన, ఎరువుల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారిని సుబ్బారి సుజాత శుక్రవారం తనిఖీ చేశారు. స్టాక్, బిల్ బుకులను తనిఖీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అదేవిధంగా హెచ్‌టీ లేదా లూస్ పత్తి విత్తనాలు అమ్మినచో వారి మీద చర్య తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు పూర్తి స్థాయిలో విత్తన విక్రయ బిలులను డీలర్లు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతు సోదరులు లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి పంట కాలం పూర్తి అయ్యేవరకు బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు నల్లమాస రాజు, మధు, ప్రశాంత్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ సైదులు



*నూతనకల్,17మే,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శుక్రవారం హైద్రాబాద్‌లో సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బోల్క సైదులు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కీలక పాత్ర పోషించారని ,కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

# విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు ఉపయోగించుకోవాలి

*పెద్దవూర, మే 17 ప్రభాతవార్త:*

విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లు ఉపయోగించుకోవాలని పెద్దవూర తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మికాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ పాఠశాల/కళాశాల అవంతిపురం మిర్యాలగూడ నందు ఈనెల 23న బాలురకు, 25వ తేదీన బాలికలకు స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి. గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివి పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులకు, ఇతర ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎస్టీ, ఎస్సీ, బీసీ, ఓసీ విద్యార్థులకు పదవ తరగతి సాధించిన జీపీఏ ప్రాతిపాధికన అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుంది. కౌన్సిలింగ్‌కు హాజరు అగు విద్యార్థులు తమ తమ అన్ని ఒరిజినల్ సర్టిఫికేట స్‌తో హాజరు కావటమే కాకుండా,రెండు సెట్లు జీరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. 4పాస్ పోర్టు సైజ్ జోటోలు కూడా వెంట తీసుకుని ఉదయం 9గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఎంపీసీ, బైపాసీ, సీఈసీ, ఎంఈసీ, హెచ్ఈసీ గ్రూపులలో ఉన్న ఖాళీ సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని పెద్దవూర తెలంగాణ సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మికాంత్‌రెడ్డి తెలిపారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

*పెద్దవూర, మే 17 ప్రభాతవార్త:*

పెద్దవూర మండల పరిధిలోని తెప్పలమడుగు శివారులో గల అమ్మ రైస్ మిల్లు యందు అక్రమంగా పీడీఎస్ బియ్యం లారీలో తరలిస్తూ, నిల్వ ఉంచారని తెలియగా వెంటనే అక్కడి ట్రాస్క్‌ఫోర్స్ నల్లగొండ వారు వెళ్లి సోదా నిర్వహించగా సుమారు 745బస్తాల్లో, ఇంకా కొంత పీడీఎస్ బియ్యం ఉన్నవి. వెంటనే సివిల్ సప్లై అధికారులకు తెలియపర్చి వారి సమక్షంలో పంచానామా నిర్వహించి పీడీఎస్ బియ్యం, లారీని స్వాధీన పరు ్చకుని, లారీడ్రైవర్, బియ్యం తరలించుటకు సహకరించిన ఇంకొంత మందిపై కేసు నమోదు చేశామని పెద్దవూర ఎస్ఐ వీరబాబు తెలిపారు.

# యువత క్రీడాకారులుగా ఎదగాలి

*డిండి, మే 17,ప్రభాతవార్త*


యువత క్రీడాకారులుగా ఎదగాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం డిండి మండలకేంద్రంలోని క్రీడాకారులకు క్రికెట్ కిట్‌లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా పున్న దినేష్ మాట్లాడుతూ క్రీడాకారులకు క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఎన్ఎస్‌యుఐ విద్యార్థిని,విద్యార్థులకు,యువతకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండటంతోపాటు చేదోడు వాదోడుగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ నాయకులు బాదమోని శ్రీనివాస్‌గౌడ్,డిండి మాజీ ఉప సర్పంచి నూకం వెంకటేష్, మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఖలీం, గోవర్ధన్, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రేమ్‌కుమార్, బాలరాజు, జంతుక రేణయ్య, అనేశ్,అరవి , అజేష్, పి.అనిల్ ,అంజి,రాకేష్ ,పరమే ష్,రాజే ష్ ు పాల్గొన్నారు.



# విద్యుత్ లోఓల్టేజి సమస్యను పరిష్కరించాలని వినతి

### బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనపర్తి సత్యప్రసాద్

*మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలంలోని జంకుతండా గ్రామపంచాయతీ పరిధిలో గల ఇండ్రస్టియల్ ఏరియాలోని జంగాకాలనీలో విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని శుక్రవారం స్థానిక డిఈ కార్యాలయంలోని టెక్నికల్ ఎఇకి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనపర్తి సత్యప్రసాద్ అధ్వర్యంలో వినతిపత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రెండు నెలలుగా జంగాలకాలనీవాసులు లోఓల్టేజి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే 11కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలన్నారు.అదే విధంగా ఇండ్లపై వేలాడుతున్న విద్యుత్ వైర్లు తొలగించి మరమ్మతులుచేయాలన్నారు. అయన వెంట మండల కార్యదర్శి ఎం.విజయ్‌నాయక్, ఉపాధ్యక్షుడు ఎం.నరేష్‌నాయక్, కో-అర్డినేటర్ సుబ్రమణ్యం, రాముహనాయక్,అంజిరెడ్డి, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకులు పశ్య రామిరెడ్డి

*హుజూర్‌నగర్‌టౌన్ మే 17 ప్రభాతవార్త*



ప్రజా సమస్యల పరిష్కారంలో ఎర్రజెండా నీడన నిరంతరం శ్రమించి సమస్యల పరిష్కారానికి పోరాటంలో ముందుండే నాయకుడు కామ్రేడ్ పశ్య రామిరెడ్డి అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ పశ్య రామిరెడ్డి 5వ వర్ధంతిని సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. ఈ సందర్భంగా యల్లావుల రాములు మాట్లాడుతూ కమ్యూనిజం జెండాను భుజాన ఎత్తుకొని తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పరిపా లనకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుడన్నారు. కమ్యూనిజం సిద్ధాంతాన్ని జీవన విధానంగా మార్చుకున్న మహా నాయకుడు దివంగత కామ్రేడ్ రామిరెడ్డి అన్నారు. సిపిఐ పార్టీలో ఆయన అనేక పదవులతోపాటు 27 సంవత్సరాలు పిఏసిఎస్ చైర్మన్‌గా, గ్రామ పంచాయితీ సభ్యునిగా, టాకా డైరెక్టర్‌గా పని చేయడం జరిగిందన్నా రు. ప్రజా సమస్యల పోరాటంలో ముందుండి పోరాడిన నాయకుడు పశ్య రామిరెడ్డి జీవితం నేడు ఎందరికో ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రమేష్, పొనుగుపాటి వాసుదేవరావు, ఇందిరాల వెంకటేశ్వర్లు, మామిడి నర్స య్య, కుడితొట్టి స్వామి, కొట్టు మోహన్‌రావు, బంటు శ్రీను, దేవరం రవీందర్‌రెడ్డి, జడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు దుస్తులు పంపిణీ

*మఠంపల్లి మే 17 ప్రభాతవార్త*



మఠంపల్లి మండలకేంద్రంలో భువనగిరి అగ్నేసమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్ధం శు క్రవారం మండలకేంద్రంలోని సెంట్ ఆన్స్ పాఠశాల ఆవరణలో నడుపు తున్న సెంట్ జోసెఫ్ వృద్ధాశ్రమంలో భువనగిరి ప్రకాశ్‌బాబు ఆయన తల్లి జ్ఞాపకార్ధం వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్య క్రమ ం నిర ్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్స రం తన తల్లి జ్ఞాపకార్ధం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయడం జరుగతుందని తెలిపారు. ఈ కార ్యక్రమంలో రెవరెండ్ సిస్టర్ రూబి, పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ సుజాత, బి.వి.రామారావు, భువనగిరి ఆనంద్, భువనగరి జోష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల వర్కర్స్ యూనియన్ సమస్యల పరిష్కారానికి కృషి

*హుజూర్‌నగర్‌రూరల్ మే 17 ప్రభాతవార్త*



బదేవాదుల వర్కర్స్ యూనియన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవార ఐఎన్‌టియుసి రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్నగౌడ్ ఆధ్వర్యంలో దేవాదుల వర్కర్స్ సమస్యల గురించి హైద్రాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ సానుకూలంగా స్పందించి త్వరలోనే దేవాదుల సమస ్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో దేవాదుల అధ్యక్షులు అడిగోప్పుల ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి బేరె రవీందర్, కార్మికులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో చోరీ

## ఉపయోగంలో లేని బ్యాటరీని ఎత్తుకెళ్లిన దుండగులు

*గరిడేపల్లి మే 17 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రాత్రి దొంగలు కార్యాలయంలోని వెనుక గేట్ తాళం ధ్వంసం చేసి ఉపయోగంలో లేని బ్యాటరీని ఎత్తుకెళ్లినట్లు తహసిల్దార్ బండ కవిత తెలిపారు. శుక్రవారం ఉదయం కార్యాలయం అటెండర్ రోజువారీగా విధులకు వచ్చి చూసేసరికి కార్యాలయంలోని వెనుక గేట్ తాళం ధ్వంసం చేసి ఉంది. దీంతో సంబంధిత అటెండర్ దొంగతనం జరిగి ఉండవచ్చని భావించి వెంటనే అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకొని కార్యాలయానికి వచ్చిన అధికారులు పరిశీలించి రికార్డ్స్, ఇతర సామాగ్రి చోరీ కాలేదని వరండాలో జనరేటర్ పక్కన ఉపయోగంలో లేని బ్యాటరీ మాత్రమే చోరీకి గురైనట్లు తహసిల్దార్ బండ కవిత తెలిపారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిరా ్యదు అందలేదనివారు తెలిపారు.

# గాయపడిన వ్యక్తికి హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆర్థిక సాయం

*దేవరకొండ, మే 17, ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ పేద వ్యక్తికి హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. దేవరకొండ పట్టణానికి చెందిన ఏశాల శ్రీనివాసులు అనే వ్యక్తి 3నెలలు క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దాదాపు 15 లక్షల ఖర్చు అయిన కోలుకోలేదు. మంచానికి పరిమితమైన శ్రీనివాసులు కుటుంబ పోషణ, చికిత్సకు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న సమయంలో హెల్పింగ్ అండ్ అసోసియేషన్ సభ్యులు తమవంతుగా రూ. 15వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్వేష్‌రెడ్డి, కేస నరేష్, రమేష్, అంజి శివ ఉన్నారు.

## సూర్యాపేట వార్త

మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

# వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధాన మహోత్సవం

*హుజూర్‌నగర్‌రూరల మే 17 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలపరిధిలోని వేపలసింగారంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధనా మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞానం బోధించి జీవ సమాధి అయిన సందర్భంగా ఈ ఆరాధన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు కడవెండి వెంకటాచారి, సోమవరపు వెంకటాచారి, చక్కెర వీరారెడ్డి, ముడెం గోపిరెడ్డి, అనె ్న ం కొండారెడ్డి, రెక్కల చిన శంభిరెడ్డి, కుందూరు చిన కోటిరెడ్డి, అంజిరెడ్డి, చేపూరి నర్సి ంహాచారి, పరిపూర్ణచారి, లక్ష్మినర్స య్య, విశ్వరూపాచారి, వెంకటేశ్వర్లు, బాబు, ఓంకార్, నరేష్, శంభయ్య, ధర్మారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రామడుగు నవీన్‌చారిని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

*తుంగతుర్తి, మే 17 ప్రభాతవార్త:*



హైదరాబాద్‌లో టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ సమావేశంలో టీపీసీసీ సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్‌చారిని సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పెద్ద ఎత్తున చేస్తున్న ప్రచారాలను కూడా ప్రజలకు తెలియజేయడంలో కీలక పాత్ర పోషించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్‌చారిని రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్‌చారి సీఎం రేవంత్ రెడ్డ ికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆటల్లో గెలుపోటములు సహజం : వార్తా ఆర్ఎం రత్నం

## క్రికెట్‌లో మనోళ్లు ఇరగదీశారు...

- ఫైనల్‌కు చేరుకున్న కొత్తగూడెం క్రికెట్ క్లబ్ జట్టు
- మూడు మ్యాచ్‌లలో రెండు మ్యాచ్‌లు మన సొంతం - నేడు ఫైనల్ మ్యాచ్



కొత్తగూడెం స్పోర్ట్స్, ప్రభాతవార్త: క్రికెట్ పోటీల్లో మనోళ్ల సత్తా చాటుకున్నారు... తమ బ్యాటింగ్, బౌలింగ్ పవర్‌తో ఇరగదీశారు. ప్రత్యర్థి జట్లకు చుక్కలు చూపించారు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడితే అందులో రెండు మ్యాచ్‌లను గెలుచుకొని తమ సత్తా ఏంటో మరోసారి నిరూపించుకున్నారు... క్రికెట్ కప్ పోటీల్లో కొత్తగూడెం క్రికెట్ క్లబ్ జట్టు తలపడి విజయ కేతనం ఎగురవేసింది. శనివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. మొదటి మ్యాచ్ ఎస్‌వీ క్రికెట్ క్లబ్‌కు, భద్రాద్రికొత్తగూడెం క్రికెట్ క్లబ్ జట్ల మధ్య జరిగింది. ఈ సందర్భంగా తొలిరోజు మ్యాచ్‌ను వార్తా దినపత్రిక రీజినల్ మేనేజర్ జేవీ రత్నం





కోచ్ దిశానిర్దేశంలో క్రమశిక్షణతో ప్రాక్టీస్ చేస్తూ ఎప్పటికప్పుడు సంసిద్ధంగా ఉండి ఎక్కడ మ్యాచ్ జరిగినా సరే అక్కడికి వెళ్లి పాల్గొని విజేతలుగా నిలుస్తున్నారు. జిల్లా ఖ్యాతిని రాష్ట్రం నలుమూలలా ఇనుమడింపజేస్తున్నారు. వీరంతా అండర్ 14 జట్టు... చిచ్చర పిడుగులు ఆటల్లో తామేమీ తక్కువ కాదన్నట్లుగా ఆడిమరీ చూపిస్తున్నారు. భద్రాచలంలో జరిగిన ఫ్రెండ్లీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటల్లో గెలుపోటములు సహజం అని, క్రమశిక్షణతో ప్రాక్టీస్ చేస్తే విజయం తప్పక వరిస్తుందని అన్నారు. ఓడిన వారు నిరాశ చెందవద్దని, ఇప్పుడు జరిగిన మిస్టేక్స్ మున్ముందు జరగకుండా చూసుకోవడానికి ఇదొక పాఠం అన్నారు. జీవితంలో కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కష్టపడక తప్పదని అన్నారు. చిన్న వయస్సు నుంచే కోచ్‌లు చెప్పే మెళకువలు పాటిస్తూ క్రీడల్లో మంచి ప్రతిభ కనపర్చాలన్నారు. భద్రాచలం టీపీ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో బెస్ట్ క్రికెట్ అకాడమీ, కొత్తగూడెం క్రికెట్ క్లబ్, ఖమ్మం జట్టు, ఎస్‌వీ క్రికెట్ అకాడమీ సూర్యాపేటలు పాల్గొన్నాయి. మొదటి మ్యాచ్ బీసీఏ భద్రాచలం వర్సెస్ ఎస్‌వీ సూర్యాపేట మధ్య జరుగగా రెండో మ్యాచ్ భద్రాద్రి క్రికెట్ క్లబ్, ఖమ్మం జట్ల మధ్య జరిగాయి. మూడో మ్యాచ్ ఎస్‌వీ క్రికెట్ క్లబ్ వర్సెస్ భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ క్లబ్ మధ్య జరిగాయి. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా వార్తా ఆర్ఎం జేవీ రత్నం క్రీడాకారుల కోసం తన సొంత ఖర్చులతో వసతిని ఏర్పాటు చేయించారు. ఏమైనా అవసరం ఉన్నా తాను చూసుకుంటానని చెప్పారు. బీకేసీసీ కోచ్ నిరంజన్ నేతృత్వంలో శిక్షణ పొందుతున్న జట్టును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. క్రికెట్ పోటీల నిర్వాహకుడు తేజ, కోచ్‌లు నిరంజన్, క్రీడాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలి : మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త17:




సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సుప్రీంకోర్టు అమలు చేసిన హైపవర్ కమిటీ వేతనాలు తక్షణమే అమలు చేయాలని మాజీఎమ్మెల్యే,ప్రజాపథం రాష్ట్ర నాయకుడు గుమ్మడి నర్సయ్య సింగరేణి యజమాన్యన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భగా జరిగిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ,పదేళ్ళు తెలంగాణను పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక పైసా పెంచలేదని,ఇవ్వలేదని ఆవేదనవ్యక్తం చేశారు.కార్మిక,రైతాంగ సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అయిన కాంట్రాక్టుకార్మికుల వేతనాలు పెంచాలని,పెనాల్టీ విధానం రద్దు చేయాలని,కాంట్రాక్టు కార్మికుల పీఎఫ్ లెక్క తేల్చాలని,పర్మినెంట్ కార్మికులకు కలిపిస్తున్న సౌకర్యాలుకలిపించాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన బ్రాంచి కమిటీని ఎన్నుకున్నరు.అధ్యక్షుడిగా వెంకట్,ఉపాధ్యక్షుడిగా బాలుచౌహాన్,కార్యదర్శిగా కొత్తవల్లిరఘు, కోశాధికారిగా సత్యనారాయణలతో పాటు ఇతర కమిటీ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో యాకుబ్‌పావాళి, శ్యామల, సైదా, శారద, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

### మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త17:




ఎన్నికల్లో రైతులకు అమలుకు సాధ్యంకాని హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ రైతులకు,ప్రజలకుపిలుపునిచ్చారు.పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గ కేంద్రంలో ధర్నా చేయాలని పిలుపు నివ్వగా జగదాంబ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దనిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగ హరిప్రియ,దిండిగాల రాజేందర్‌లు మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో రైతులకు రూ.500 బోనస్,ధ్యాన్యంప్రభుత్వం కొనుగోలు చేస్తామని,రూ.2లక్షల రుణ మాఫీ,తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేస్తామని,అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేస్తామనిచెప్పి ఒక్కటంటే ఒక్కటి కుడా అమలు చేయలేదన్నారు.మరల ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సైతం తప్పుడు హామీలు ఇచ్చారని అయినప్పటికిప్రజలు నమ్మలేదన్నారు.ఈ సారి ప్రజలు కాంగ్రెస్ మాటలు నమ్మలేదన్నారు. రైతులకు అందించే కరెంట్‌ను సైతం అందించటంలో విఫలం చెందిందన్నారు.రైతుబంధు డబ్బులు సైతం ఇవ్వలేదన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని తక్షణమే దింపేయాల్సిన అవసరం ఉందన్నారు.భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ,కౌన్సిలర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి : ఎమ్మెల్యే కోరం

ఇల్లందు,అర్బన్,మే, ప్రభాతవార్త17:

ఈ నెల 27 జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పట్టభద్రులకుపిలుపునిచ్చారు.ఈ మేరకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు.తీన్మార్ మల్లన్న అన్నిరకాల ప్రజల సమస్యలపై పట్టు ఉన్న వ్యక్తి గెలిపించకోవాల్సి అవసరం మనందరిపై ఉందన్నారు.దీన్ని దృష్టిలో పెట్టుకొని పట్టబద్రులు కాంగ్రెస్ అభ్యర్థినిగెలిపించాలన్నారు. ఈ



సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు డానియల్,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పండి

**-నిరుద్యోగుల పక్షాన పోరాడే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీని గెలిపించండి**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలో రెడ్డి సత్రం నందు భద్రాచలం నియోజకవర్గం పట్టభద్రుల సమావేశం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఖమ్మం నల్గొండ వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. విద్యావంతులు, మేధావులు ఆలోచించి ప్రజల పక్షాన నిరుద్యోగుల పక్షాన పోరాడే గొంతుకగా వస్తున్న నన్ను ఆదరించాలని, మోసగాలను ఓడించాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో 50 వేల మెగా డిఎస్సీ విడుదల చేస్తామని చెప్పి మాయమాటలతో నిరుద్యోగులను మోసం చేసిందని పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగుల కొరకు అనేక పాలసీలు రూపొందించారని అన్నారు. పట్టభద్రులందరూ ఆలోచించి ప్రశ్నించే గొంతుక మీ ముందుకు వస్తున్న నన్ను ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇదే క్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో పదివేలు రాష్ట్రం సుబిక్షంగా ఉందని, రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికి కష్టం వచ్చినా గులాబీ జెండా అండగా ఉందని, మరొకసారి నల్లగొండ ఖమ్మం వరంగల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. నిరుద్యోగులను మోసం చేస్తూ అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో పట్ట బద్రులు బుద్ధి చెప్పాలని విద్యావంతులకు మోసగాళ్లకు జరిగే ఎన్నికల్లో విద్యావంతుడైన రాకేశ్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు బోదెబోయిన బుచ్చయ్య, దొడ్డి తాతారావు, తాండ్ర వెంకట రమణరావు, వాజేడు వెంకటాపురం మండల అధ్యక్షులు పెనుబల్లి రామకృష్ణారెడ్డి, గంప రాంబాబు, చర్ల మండల నాయకులు లంకరాజు, దుమ్ముగూడెం గంప రాంబాబు, చర్ల మండల నాయకులు లంకరాజు, దుమ్ముగూడెం మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నె సత్యాలు, కనితి రాముడు, భద్రాచలం మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, పడిసిరి శ్రీనివాస్, ప్రభోద్ కుమార్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వరిధాన్యం కొనుగోలుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

**-జడ్పీటీసీ శ్రీనివాసరావు**

*పాలకుర్తి, మే 17 (ప్రభాతవార్త) :* కాంగ్రెస్ ప్రభుత్వం అకాలవర్షాలతో తడిసిన వరిధాన్యం కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వల్లనే వర్షాలకు ధాన్యం తడిసిందన్నారు. దీంతో రైతాంగాం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొని రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతులకు బోనస్ ఇస్తామని ఎన్నికల వాగ్దానంచేసి ఇప్పుడు బోనస్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని



ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్నా యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా చెల్లించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, అదేవిధంగా రైతుభరోసా చెల్లించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్‌చేశారు.

# నేరాల నియంత్రణకు సీసీకెమెరాల ఏర్పాటు ఎంతో ఉపయోగం

**-సీఐ ఎల్.రఘుపతిరెడ్డి**

*జనగామ టౌన్, మే 17 (ప్రభాతవార్త) :*



నేరాలు జరగకుండా నియంత్రించేందుకు గాను సీసీకెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని జనగామ సీఐ ఎల్.రఘుపతిరెడ్డి సూచించారు. శుక్రవారం జనగామలో జరుగుతున్న నేరాల దృష్ట్యా బీఎంఆర్‌గార్డెన్‌లో సీసీకెమెరాలను ఏర్పాటు కార్యక్రమానికి సీఐ ఎల్.రఘుపతిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా సీఐ రఘుపతిరెడ్డి మాట్లాడుతూ నేరాలు జరగకుండా నియంత్రించేందుకు గాను సీసీకెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, ఒక్క సీసీకెమెరా వంద మనుషులతో సమానమని తెలిపారు. జనగామలో ఉన్నటువంటి మిగతా ఫంక్షన్‌హాల్స్, వ్యాపార సముదాయాలు, ప్రైవేటు సంస్థలు, ప్రైవేటు షాపులు, హోటల్స్, స్కూల్స్, కళాశాలలు, సొంత ఇంటి గృహాలకు కూడా సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ భరత్, బీఎంఆర్ గార్డెన్ యజమాని ముకుందరెడ్డి, జనగామ ఫంక్షన్‌హాల్స్ అధ్యక్షుడు యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవం

*రఘునాథపల్లి, మే 17 (ప్రభాతవార్త) :* మండలంలోని కోమల్లలో నేడు(శనివారం) శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవంను నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి పెంట క్రిష్ణమూర్తి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11గంటలకు స్వామివారి కళ్యాణం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. కార్యక్రమం అనంతరం వలబోజు వెంకట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలియచేశారు.

## గ్రామాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీ షురూ

*బచ్చన్నపేట, మే 17 (ప్రభాతవార్త) :*



మండలంలోని ఆయా గ్రామాల్లోని పట్టభద్రుల ఓటర్లకు సంబంధించి స్లిప్పులను శుక్రవారం నుంచి ప్రారంభించారు. తహసీల్దార్ విశాలాక్షి ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల బీఎల్ఓలు ఉదయం నుంచి ఓటర్‌స్లిప్పుల పంపిణీ ప్రారంభించారు. ఈసందర్భంగా తహసీల్దార్ విశాలాక్షి మాట్లాడుతూ రెండురోజుల్లో స్లిప్పుల పంపిణీ పూర్తి కావాలన్నారు. ఈనెల 27న పోలింగ్ ఉన్నందున బీఎల్ఓలో నిర్లక్ష్యం చేయకుండా ప్రతీ పట్టభద్రుడికి ఓటరుస్లిప్పు ఇంటికి చేరాలన్నారు. ఏ ఒక్కరూ స్లిప్పు ఇంటికి రాలేదని అనవద్దని సూచించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఎల్ఓలు సుంకోజు రజిత, పస్తం లక్ష్మీ, వినోద, విజయ, రమాదేవి, సంతోష, వనజ, జ్యోతి, బాలమణి, రజని, ఉషా, విజయ, కమల, పద్మ, రాములమ్మ, శ్రీనివాస్, ప్రభాకర్, బాబుగౌడ్, రాజు, కవిత, సిద్ధార్థ, ప్రేమలక్ష్మీ, శ్రీనివాస్, రాజు, సునిత, లలిత, శ్యామల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కొన్నెలో అనారోగ్య బాధితులకు ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, మే 17 (ప్రభాతవార్త) :*



మండలంలోని కొన్నె గ్రామంలో మూడు కుటుంబాల అనారోగ్య బాధితులకు చెందిన వారికి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, సామాజిక సేవ కార్యకర్త కోడూరి శివకుమార్ ఆర్థికసాయం అందచేశారు. శుక్రవారం కోడూరి శివకుమార్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మనోధైర్యం కల్పించి తానున్నానని వివిధ కారణాలతో బాధపడుతున్న శ్రీలత, ధనుంజయ్, మాధవి లను పరామర్శించారు. ఈసందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందించి వారికి మనోధైర్యం కల్పించారు. కోట్ల ఆసినత ఉన్నా చీమకు కూడా సాయం చేయని ఈరోజుల్లోపేదలకు తాను ఉన్నానని పేదవారికి ఆర్థికసాయం అందిస్తు ముందుకు వస్తున్న శివకుమార్‌ను గ్రామస్థులు అభినందించగా, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేశారు.

## నేడు విద్యుత్ సేవలకు అంతరాయం

*నెక్కొండ, మే 17, (ప్రభాతవార్త)* 33/11 కేవి పత్తిపాక, రెడ్లవాడ, అలంకానిపేట గ్రామాల యందు నేడు 8గంటల నుండి 12గంటల వరకు విద్యుత్ మరమ్మత్తులు, తీగలకు అటంకంగా ఉన్న చెట్ల తొలగింపు పనులు కొనసాగుతున్నందున విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు విద్యుత్ వినియోగదారులు ఇది గమనించి సహకరించగలరని డీఈ ఆర్.శ్రీధర్ తెలిపారు.

## మున్నూరు కాపుల చైతన్య యాత్ర

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 17 :*



మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచు, వార్డు సభ్యులు, కౌన్సిలర్, కార్పోరేటర్, మున్నూరు కాపు పటేల్స్ అభ్యర్థుల గెలుపు కోసం నిర్వహిస్తున్న చైతన్య యాత్ర శుక్రవారం మణుగూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా మణుగూరులో మున్నూరుకాపు సంఘం నాయకులు వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్యపటేల్, మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం నాయకులు గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ గాజుల కోటేశ్వర్‌రావు, ఆవుల కనకయ్య, బేతంచర్ల వెంకటేశ్వర్లు, గాజుల పూర్ణచందర్‌రావు, మద్రి సారంగపాణి, టి.వెంకటేశ్వరరావు, చరణ్, సురేంద్రపటేల్, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి సన్మానం

*మణుగూరు, (ప్రభాతవార్త), మే 17 :*



ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి శుక్రవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రతో కలిసి మణుగూరుకు విచ్చేయడంతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కొలేటి భవానీశంకర్, పాడెం నరేంద్రకుమార్, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, యాదగిరిగౌడ్, కుంట లక్ష్మణ్, నాగెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులందరికి పీఆర్‌సీని వెంటనే అమలుచేయాలి

*లింగాలఘణపురం, మే 17 (ప్రభాతవార్త) :*



ప్రభుత్వం రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ జనగామ పక్షాన ఉద్యోగులందరికి 50శాతం పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మట్టపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు ఒకే దగ్గర పనిచేస్తున్న అన్ని తరగతుల ఉద్యోగులను బదిలీ చేయాలని, పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసిన ఉద్యోగుల అందరికి ఒకే విధమైన టీఏలు, డీఏలు చెల్లించాలని ఈసందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

## పిడుగుపాటుకు బర్రె మృతి

*పాలకుర్తి, మే 17 (ప్రభాతవార్త) :*



పాల కుర్తి మండలం హరిజన కాలనీ గ్రామ పంచాయతీకి చెందిన ఐలేని దేవేందర్ రావుకు చెందిన బర్రె పిడుగు పాటుకు మృతి చెందింది. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షా నికి పిడుగు పడడంతో ఇంటి ఆరుబయట కట్టేసిన బర్రెపై పిడుగు పడడం తో అక్కడికక్కడే మృతిచెందింది. బర్రె విలువ సుమారు 70వేలు ఉంటుందని బాధిత రైతు దేవేందర్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం పరిహారం ఇచ్చి ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# ఆక్రమణకు గురవుతున్న దిర్శించర్ల ఊర చెరువు

- చెరువు ఆనవాలు కోల్పోతుందని స్థానికుల ఆందోళన
- చోద్యం చూస్తున్న అధికారులు
- హద్దులు లేకపోవడంతోనే ఆక్రమణకు గురి





**నేరేడుచర్లటౌన్ మే 17 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ఊర చెరువు గత కొంతకాలంగా ఆక్రమణకు గురవుతున్నా సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో చెరువు ఆనవాళ్లు కోల్పోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గతంలో ఎలాంటి నీటి వనరులు లేని సమయంలో భూగర్భ జలాలు పెంపొందడానికి, పంటలు సాగు చేసుకోవడానికి, తాగు నీటి కోసం ఏర్పాటు చేసిన చెరువులు నేడు పరిసర ప్రాంత రైతులు ఆ క్రమించుకుంటుండటంతో భవిష్యత్‌లో చెరువు లు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేరేడుచర్ల నుండి జాన్‌పహాడ్ రహదారి వెంటనే ఉన్న ఈ చెరువులో చుట్టుపక్కల రైతులు మట్టి పోసి ఆ క్రమించుకుంటున్నప్పటికీ స్థానికులు అధికారుల దృష్టికి తీసుకు వెళుతున్నప్పటికీ తు.తు మంత్రంగా చర్యలు తీసుకోవడం వల్ల ఆక్రమణలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువును ఆనుకొని సాగు చేసుకుంటున్న కొంత మంది రైతులు చెరువు శిఖం భూమిని ప్రతి ఏటా కొద్ది కొద్దిగా యధేచ్ఛగా ఆక్రమించుకుంటున్నా సంబంధిత అధికారులు మాత్రం ఆవైపు కన్నెత్తి కూడా చూడటంలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ ఏడాది చెరువులో చుక్క నీరు లేకుండా ఎండిపోయింది. ఇదే అదనుగా కొంతమంది రైతులు పెద్ద ఎత్తున ఆక్రమణలకు పాల్పడ్డారు. చెరువు సమీపంలోని రైతుఏకంగా చెరువులోనే మట్టి ఎత్తుకొని శిఖం భూమిని చదును చేసుకుంటున్నారు. 52 సర్వేనెం.లోని ఊర చెరువు మొత్తం 111,66ఎకరాలు స్థలంలో చెరువు శిఖం ఉంది. 150 ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందిస్తుంది. కానీ ప్రస్తుతం దానిలో మూడోవంతు మేరకు ఆక్రమణకు గురైందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ఈ చెరువును పునరుద్ధరించడం కోసం గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం కింద రూ.33 లక్షలు మంజూరు చేసింది. కానీ గుత్తేదారులు ఆక్రమణకుగురైన చెరువు శిఖం భూముల జోలికి వెళ్లకుండా మిగిలిన చెరువులోనే పూడిక తీత పనులు చేపట్టారు. దీంతో రైతులు చెరువు భూమిని ఆక్రమించుకోవడానికి అవకాశం ఏర్పడింది. చెరువు సమీపంలోని రైతులు ఏకంగా నా పొలంలో కూడా శిఖం భూమి ఉందని, ప్రభుత్వ సర్వే చేస్తే అందరితోపాటు నాభూమిలోని శిఖం భూమి పోతుందని లేకపోతే అంతే ఉంటుందని బాహాటంగా ఒప్పుకుంటున్న అధికారులు పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ ఒక్క ఊర చెరువే కాదు ఇదే విధంగా మండలంలోని అనేక చెరువులు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. తక్షణమే రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంగా దృష్టి సారించి ఆక్రమణలకు గురైన చెరువు శిఖంను గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు. హద్దులు ఏర్పాటు చేయాలి... చెరువు శిఖం భూములకు హద్దులు లేకపోవడంతో చెరువు చుట్టూ ఉన్న రైతులు ప్రతి ఏటా చెరువులో నీళ్లు లేని సమయంలో వాటిని ఆ క్రమించుకుంటున్నారు. ఉపాధి కూలీల చేత చెరువులో పూడిక తీత పనులు చేపడుతున్నారు. అయినా కొంత మంది జెసిబిల సహాయంతో మట్టిని తోడేస్తున్నారు. రెవిన్యూ, నీటిపారుదలశాఖ అధికారులు సమన్వయంతో చెరువు హద్దులు నిర్ణయించి వాటికి ఉపాధి సిబ్బంది చేత హద్దులు ఏర్పాటు చేయిస్తే చెరువు ఆక్రమణకు గురికాకుండా రక్షణ కలుగుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. తహసిల్దార్ వివరణ... దిర్శించర్ల చెరువు ఆక్రమణకు గురైన విషయాన్ని నేరేడుచర్ల తహసిల్దార్ సురగి సైదులు వివరణ కోరగా ఆక్రమణకు గురవుతున్న విషయం తన దృష్టికి రాగానే వెంటనే సిబ్బందిని చెరువు వద్దకు పంపించి పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువు రక్షణకు ఎపుడు ఎలాంటి సహకారం అందించాలని కోరినపుడు తక్షణమే సిబ్బందితో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. చెరువుల పరిరక్షణకు ఇరిగేషన్ శాఖనే చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు.

## బంగారు గనిగా మారిన పాలేరు వాగు..



మొదటి పేజీ తరువాయి

రెవెన్యూ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతి లేకుండా గత కొద్ది రోజులుగా గ్రామంలో జోరుగా ఇసుక రవాణా చేస్తున్నారు. పాలేరు వాగులో ఇసుక మేటలు బంగారు గనులుగా మారాయి. ఈ మేరకు గ్రామంలోని కొంతమంది ఇసుక దళారులు రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా ఇసుక రవాణా చేసుకుంటూ డబ్బులు దండుకుంటున్నారు. ప్రస్తుతం మధ్యాహ్నం సమయంలో ఇసుక రవాణాకు బ్రేక్ ఇచ్చి రాత్రి 7 గంటల నుండి అర్ధరాత్రి వరకు అడ్డగోలుగా అడ్డు అదుపు లేకుండా అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు.. అక్రమ తవ్వకాల వల్ల కాలువలు వాగులు వ్యవసాయ పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుక 5 వేల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ఇసుక అక్రమ రవాణా మూలంగా భూగర్భజలాలు అడుగంటి బోర్లలో నీటిమట్టం పడిపోతుందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకుని ఇసుక అక్రమ రవాణాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### భయాందోళనకు గురవుతున్న గ్రామస్తులు...

అధిక వేగంతో గ్రామాల మధ్య నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాల్లో కూడా ఇసుక ట్రాక్టర్లు వేగంగా తిరుగుతుండడంతో గ్రామ స్రపజలు భయాందోళన చెందుతున్నారు. గతంలో ఇదే క్రమంలో అధిక వేగంతో ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదానికి గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగినా కూడా అధికారులు అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమయ్యారని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో మళ్లీ ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ డంపులుగా ఏర్పాటు చేసుకొని ఇష్టానుసారంగా విక్రయాలు జరుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇష్టానుసారంగా ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వకుండా పరిమితితో ఇసుకను రవాణా చేసేందుకు అనుమతి ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక డంపులపై అధికారులు చర్యలు తీసుకోవాలనిస స్థానికులు కోరుతున్నారు.

# పరీక్ష నిర్వాహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** వచ్చే జూన్ 9వ తేదీన జరిగే గ్రూప్-1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్రతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. వచ్చే జూన్ 9వ తేదీన భువనగిరి పట్టణంలోని తొమ్మిది పరీక్షా కేంద్రాలలో మదర్ థెరిసా హై స్కూల్, మాంటెస్సోరి హైస్కూల్, దివ్యబాల విద్యాలయం హై స్కూల్, వెన్నెల ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, భువనగిరి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, పెంటగీనగర్‌లోని ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ కాలేజీ, పహాడీనగర్‌లోని శ్రీ నవభారత్ డిగ్రీ, పిజి కాలేజీ, ఆజాద్ రోడ్‌లోని సెంటర్-ఏ కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, మొత్తం 3349 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలియజేస్తూ, ఇందుకోసం ఇద్దరు రూట్ ఆఫీసర్లను, ప్రతి సెంటర్కుఉ ఒక అబ్జర్వర్ ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉండేలా పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం స్క్రైబ్‌లను నియమించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో నిబంధనల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, పరీక్ష రోజు అన్ని జీరాక్సు షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలని, రెండు రూట్లకు సంబంధించి పరీక్ష మెటరీయల్ రవాణా కోసం వాహనాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష రోజు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల కోసం అదనంగా, ప్రత్యేకంగా బస్సులు నడపాలని, తొమ్మిది పరీక్షా కేంద్రాలలో మందులతో మెడికల్ క్యాంపులు, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, పరీక్ష రోజున ఎలాంటి అంతరాయం లేకుండా పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సరఫరా ఉండాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలలో పరిశుభ్రంగా పారిశుద్య చర్యలు పూర్తి చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అభ్యర్థులను పరీక్ష రోజు ఉదయం 9 గంటల నంఉడే అనుమతించడం జరుగుతుందని, ఉదయం 10 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేయడం జరుగుతుందని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరని, అభ్యర్థులు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. పరీక్షా సమయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఉంటుందని ఈతెలిపారు. సెల్ ఫోన్స్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ఎట్టి పరిస్థితిలో అనుమంతిచబడవని, ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ చేయడం జరుగుతుందని, చేతులకు గోరింటాకు, కోన్ ఉండరాదని తెలిపారు. చెప్పులు మాత్రమే ధరించి రావాలని, సాక్స్ బూట్లు, ధరించి రావద్దని, అభ్యర్థులు బ్లూ లేదా బ్లాక్ పెన్నులు తెచ్చుకోవాలని, తమ వెంట హాల్ టికెట్‌తో పాటు ఐడి ప్రూఫ్‌గా ఫోటోతో కూడిన ఐడి కార్డు తెచ్చుకోవాలని సూచిస్తూ అభ్యర్థులు పరీక్ష రోజుకు రెండు మూడు రోజుల ముందే తమ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించుకోవాలని, తద్వారా నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవచ్చునని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా విద్యాశాఖ అధికారి కే.నారాయణ రెడ్డి, జిల్లాకు సంబంధించి గ్రూప్ -1 పరీక్ష నిర్వహణ రీజనల్ కోఆర్డినేటరు డాక్టర్ హలావత్ బాలాజీ, రాచకొండ ఏసీపీ టి.కరుణాకర్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పాపారావు, తహసిల్దారు అంజిరెడ్డి, ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి రమణి, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వరరావు, విద్యుత్, రవాణ, ఆర్టీసీ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలంటూ రైతుల రాస్తారోకో

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**





రబీ సీజన్ ధాన్యం కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో శుక్రవారం రైతులు బీజేపీ, బీఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు నెల రోజుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చినప్పటికి వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఫలితంగా వర్షాలకు ధాన్యం తడిసి పోయి మొలకెత్తుతున్నాయని మండిపడ్డారు. అధికారులు పట్టించుకోక పోవడంతో ధాన్యం తడిసి ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు తెలిపారు. ఐకేపీ మహిళలు ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కొనుగోలు విషయంలో ప్రభుత్వ అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ స్పందించడం లేదని రైతులు వాపోయారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాస్తారోకోలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు బీసు చందర్‌గౌడ్, బండారు సత్యనారాయణ, బొబ్బల ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ, కోరె భిక్షపతి, గట్టు శంకర్, యాస కృష్ణారెడ్డి, ఏనుగు జాన్‌రెడ్డి, ఎలిమినేటి రంగారెడ్డి, నాగం శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, మాద మల్లయ్య, మజ్జిగ నరేష్, శ్రీశైలం, తదితరులు ఉన్నారు.